నవభూమి
www.navabhoomi.in
6 హైదరాబాద్
మంగళవారం
22,ఏప్రిల్ 2025

# ప్రత్యేక రైళ్ల కోసం ప్రయాణికులు ఎదురుచూపు



**నరసాపురం-నవభూమి** వేసవి వచ్చిందంటే రైళ్లకు ఫుల్ డిమాండ్ ఉంటుంది. అందులోనూ ఏసీ కోచ్‌లకు ఖాళీ ఉండదు. దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులంతా ఏసీ టిక్కెట్లకు ఎగబడతారు. అయితే ఈసారి ప్రధాన రైళ్లకు ముందు సమ్మర్ డిమాండ్ తాకింది. జిల్లా మీదుగా వెళ్లే షిర్డీ, తిరుపతి, బెంగళూరు, హైద్రాబాద్ వంటి రైళ్లు నిండుకున్నాయి. ప్రయాణికులంతా స్పెషల్ రైళ్ల కోసం ఎదురుచూస్తున్నారు. అయితే రైల్వే ఇంతవరకు వాటి ఊసే ఎత్తడం లేదు. నామమాత్రంగా నరసాపురం నుంచి బెంగ ళూరు మీదుగా ఒక ప్రత్యేక రైలు వేసి చేతులు దులుపుకుంది. డిమాండ్ ఉన్న తిరుపతి, నాగర్‌సోల్ వంటి రూట్లలో ఎటువంటి రైళ్లను నడపడం లేదు.దీంతో యాత్రలకు వెళదామని ప్లాన్ చేసుకున్న ప్రయాణికులు తాత్కాలిక టిక్కెట్లపై ఆధారపడాల్సి వచ్చింది. ప్రస్తుతం నరసాపురం నుంచి షిర్డీకి నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ నడుస్తుంది. దీనికి నెలల ముందుగానే టిక్కెట్లు నిండుకుంటాయి. వేసవి వచ్చిందంటే ఈ రైలుకు ఫుల్ డిమాండ్. జిల్లా నుంచే కాకుండా ఉమ్మడి కృష్ణా, ప్రకాశం, గుంటూరు కోనసీమ జిల్లా ప్రజలు కూడా ఈ రైలునే ఆశ్రయిస్తారు. ప్రస్తుతం 23 కోచ్‌లతో నడుస్తున్న ఈ రైలు వేసవికి ఫుల్ అయిపోయింది. దీంతో షిర్డీ వెళ్లే ప్రయాణికులు స్పెషల్ రైళ్ల కోసం ఎదురుచూస్తున్నారు. కనీసం నెలలో ఒక్క రైలైనా నడిపితే సగం డిమాండ్ తగ్గే ఛాన్స్ ఉంది. ఇక తిరుపతికి ఇదే డిమాండ్. సాధారణంగా చాలామంది వేసవి సెలవుల్లో తిరుపతి వెళ్లి మొక్కులు తీర్చుకుంటారు. దానికి అను గుణంగా దర్శనం టికెట్లు కూడా బుక్ చేసుకుంటారు.ప్రస్తుతం జిల్లా నుంచి రెండు రైళ్లు మాత్రమే నడుస్తున్నాయి. అందులో ఒకటి నరసాపురం నుంచి వెళ్తుంటే..మరొకటి కాకినాడ నుంచి బెంగళూరుకు తిరుపతి మీదుగా వెళ్లే శేషాద్రి ఒకటి. ఈ రైలులో ఎక్కువగా బెంగళూరు వెళ్లే ప్రయాణికులే ఉంటారు.

## పాడి రైతులు ఎండాకాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**పోతునూరు గ్రామీణ పశు వైద్య కేంద్రం జూనియర్ వెటర్నరీ అధికారి సిహెచ్ శ్రీరామ్ దొర**



**దెందులూరు ఏప్రిల్ 21 నవభూమి :**ఎండాకాలంలో పాడి రైతులు తప్పనిసరిగా పశువులకు ఎండ తగలకుండా నీడలో ఉంచాలని కలుషితమైన త్రాగునీరు ఇవ్వకుండా సురక్షితమైన త్రాగునీరు పశువులకు అందిస్తూ ఉండాలని పశువులకు సమయానికి అన్ని రకాల వ్యాక్సిన్లు వేయించాలని పోతునూరు గ్రామీణ పశు వైద్య కేంద్రం జూనియర్ వెటర్నరీ అధికారి సిహెచ్ శ్రీరామ్ దొర అన్నారు. సోమవారం దెందులూరు మండలం పోతునూరు గ్రామంలోని గ్రామీణ పశు వైద్య కేంద్రం ఆవరణలో పలు పశువులకు పలు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు, పాడి రైతులకు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ అందిస్తున్న పథకాలపై పలు సూచనలు సలహాలు అందజేశారు.

## మాజీ ఎంపీ సైఫుల్లా కుమారుడు కేఎం జఖీవుల్లా మృతి బాధాకరం

**రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత**



**అనంతపురం, ఏప్రిల్ 21 నవభూమి :**మాజీ ఎంపీ సైఫుల్లా కుమారుడు కేఎం జఖీవుల్లా మృతి బాధాకరమని రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత మరియు జౌలి శాఖ మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు. సోమవారం అనంతపురం నగరంలోని రామ్ నగర్ లో అంబేద్కర్ ఫ్లైఓవర్ పక్కన ఉన్న మాజీ రాజ్యసభ సభ్యులు కేఎం సైఫుల్లా ఇంటివద్ద ఆయన కుమారుడు కేఎం జఖీవుల్లా గుండెపోటుతో మృతి చెందగా, మృతదేహానికి మంత్రి ఎస్.సవిత, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, తదితరులు నివాళులు అర్పించారు. కేఎం సైఫుల్లాను మంత్రి, ఎమ్మెల్యేలు ఓదార్చి,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానభూతి తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి ఎస్.సవిత మాట్లాడుతూ జఖీవుల్లా గుండెపోటుతో మృతిచెందడం తీరని లోటన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావాలని ఆయన అనంతపురం నుంచి పెనుకొండ బాబయ్య స్వామి దర్గాకు పాదయాత్ర చేశారని గుర్తు చేసుకున్నారు. జఖీవుల్లా మృతి పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చాలా బాధపడ్డారన్నారు. వారి కుటుంబానికి తాము అండగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ మాజీ ఎంపీ సైఫుల్లా కుమారుడు, మిత్రుడు కేఎం జఖీవుల్లా నిన్నటిరోజున చనిపోవడం తీరని లోటన్నారు. ఆయన ఎంతో కష్టపడి పని చేసే వ్యక్తి అని, ఆయన మృతి బాధాకరమన్నారు. జక్కీవుల్లా చేపట్టిన సేవా కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు. జఖీవుల్లా దేహానికి నివాళులు అర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, తదితరులు ఉన్నారు.


## గుండెపోటుతో మృతి చెందిన జకీవుల్లాకు నివాళులు అర్పించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె

**అనంతపురం ఏప్రిల్ 21 నవభూమి :**మాజీ రాజ్యసభ సభ్యుడు కె ఏం సైపుల్లా రెండవ కుమారుడు తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కే ఏం జకీవుల్లా గుండెపోటు మృతి చెందడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు అనంతపురం రామ్ నగర్ లో ఉన్న కే. ఏం. సై పుల్లా నివాసంలో మృతుడు జాకివుల్లా భౌతికకాయానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. జకి వుల్ల మృతిపై వారి కుటుంబ సభ్యులతో సమాచారం అడిగి తెలుసుకున్నారు. జాకీవు ల్లా మృతి అత్యంత బాధాకరమని ఆయన లేని లోటు ఆ కుటుంబానికి తెలుగుదేశం పార్టీకి అనంతపురం నియోజవర్గ ప్రజలకు తీరని లోటు అన్నారు. జకీవుల్లా మృతి తో శోక సంద్రంలో ఉన్న ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వాలని అల్లా ను కోరుకున్నారు. అనంతరం వారి కుటుంబానికి వారు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, టీడీపీ నాయకులు రాయల్ మురళీ, కృష్ణమోహన్ , లక్ష్మీపతి ,పరమేశ్ , వెంకటప్ప , సింగవరం రవి , స్థానిక పుట్టపర్తి నియోజవర్గ నాయకులు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రత్నప్ప చౌదరి ,గంగాధర్ నాయుడు ,బీసీ గంగన్న, రామారావు , కౌన్సిలర్ లక్ష్మీపతి, స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మోయలేని బాధను మిగిల్చి పోయావా మిత్రమా

- ◆ జకీవుల్లా మృతిపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ఉద్వేగం
- ◆ జకీవుల్లా పార్థివ దేహాన్ని మోసిన ఎమ్మెల్యే దగ్గుపాటి
- ◆ అంత్యక్రియలు ముగిసే వరకు జకీవుల్లా వద్దనే ఉన్న ఎమ్మెల్యే





**అనంతపురం ఏప్రిల్ 22 నవభూమి :**ఎన్నికల్లో వెన్నంటే ఉంటి నా గెలుపు కోసం కష్టపడి ఇప్పుడు విడిచి వెళ్లిపోయావా మిత్రమా అంటూ జకీవుల్లా మృతిపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఉద్వేగానికి గురయ్యారు. ఆదివారం రోజు గుండెపోటుతో అకాల మరణం చెందిన జకీవుల్లా పార్థివదేహాన్ని హైదరాబాద్ నుంచి అనంతపురంలోని తన నివాసానికి తరలించారు. జిల్లా అధ్యక్షుడు వెంకటేశుడు యాదవ్, మంత్రి సవిత లతో కలిసి అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి జకీవుల్లా ఇంటికి వెళ్లారు. ఆయన పార్థివ దేహం పై తెలుగుదేశం పార్టీ జెండా కప్పి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎంపీ సైఫుల్లాకు, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జకీవుల్లా మృతితో తన కార్యక్రమలన్నీ రద్దు చేసుకున్నారు. ఉదయం నుంచి అంత్యక్రియలు పూర్తయ్యే వరకు ఆయన అక్కడే ఉండిపోయారు. జకీవుల్లాను చివరిసారి చూసేందుకు వచ్చిన ప్రతి ఒక్కర్నీ కలుస్తూ కార్యక్రమం చివరకు ఎమ్మెల్యే అక్కడే కనిపించారు. అంతిమయాత్రలో జకీవుల్లా పార్థీవదేహాన్ని మోస్తూ ఆయనతో ఉన్న అనుబంధాన్ని చాటుకున్నారు. అశోక్ నగర్ లోని ఖబరస్తాన్ లో అంత్యక్రియలు పూర్తయ్యే దగ్గుపాటి వారి కుటుంబం వెంట ఉన్నారు. అంతిమయాత్రలో జిల్లా టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రచార సమయంలో జకీవుల్లాతో కలిసిన ప్రయాణం ప్రారంభమైందని తన గెలుపు కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. అలాంటి నేత ఇలా అకాల మరణం చెందడం చాలా బాధాకరమని దగ్గుపాటి ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదేళ్లపాటు తెలుగుదేశం పార్టీ క్యాడర్ ను ఐక్యంగా ఉంచుతూ యువ గళం పాదయాత్రలో కీలకంగా వ్యవహరించిన జకీవుల్లా చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి కావాలని పెనుకొండ బాబయ్య దర్గా వరకు పాదయాత్ర చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం డోన్ ఇన్చార్జిగా, అబ్జర్వర్ గా, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా సేవలందించేవారున్నారు. పార్టీలో ఎంతో యాక్టివ్ గా ఉండే జకీవుల్లా ఇంత హఠాత్తుగా మరణించడం.. తనతో పాటు కార్యకర్తలు కూడా జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జకీవుల్లా మరణం పార్టీకి తీరని లోటని ఆయన కుటుంబం వెంట పార్టీ ఎప్పటికీ ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు.

### వివిపి సిఫార్సు లేఖలు, ఉన్నతాధికారుల డిఓ లెటర్‌లపై

# సరైన చర్యలు తీసుకోవాలి





**అనంతపురం, ఏప్రిల్ 21 నవభూమి :**విఐపి సిఫార్సు లేఖలు, ఉన్నతాధికారుల డిఓ లెటర్ లపై సరైన విధమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో పెండింగ్‌లో ఉన్న విఐపి సిఫార్సులు విజ్ఞతలు, ఉన్నతాధికారుల డిఓ లెటర్ లు, తదితర అంశాలపై ఆయా శాఖల జిల్లా అధికారులతో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ లతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విఐపి సిఫార్సు లేఖలు, ఉన్నతాధికారుల డిఓ లెటర్లు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బొమ్మనహాల్ మండలం నేమకల్లు గ్రామంలో పర్యటించి ఇచ్చిన హామీలు, మంత్రి నారా లోకేష్ పాదయాత్ర హామీలు, తదితర వాటికి సంబంధించి సామరస్యంగా, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని, అందుకు సంబంధించిన ఎప్పటికప్పుడు అప్డేట్ లను తెలియజేయాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. ఆయా లేఖలకు సంబంధించి ప్రణాళిక ప్రకారం లోతుగా పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలన్నారు. ఉన్నతాధికారులకు పంపించాల్సినవి వెంటనే పంపించాలన్నారు. ఇందులో ఏమైనా సున్నితమైన సమస్యలు ఉంటే తనకు తెలియజేయాలని, సమస్యల పరిష్కారంలో నిబంధనలు పాటించాలన్నారు. ఆయా లేఖలు, సమస్యలకు సంబంధించి ఈ ఫైల్ నెంబర్లను ఇవ్వాలన్నారు. జిల్లా అధికారులు పారదర్శకత, వృత్తి నైపుణ్యంతో పని చేయాలన్నారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వచ్చిందని, దీనికి సంబంధించి ముందుకు తీసుకుని వెళ్లేందుకు తగిన చర్యలు తీసుకోవాలని డిఈఓని ఆదేశించారు. నియోజకవర్గ వారిగా డెవలప్మెంట్ ప్లాన్ ని తయారు చేయాలన్నారు. వేసవి నేపథ్యంలో చలివేంద్రాలను అవసరమైన చోట ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని, శాశ్వత ఆర్ఓ వాటర్ సౌకర్యం కల్పించాలన్నారు.ఈ సమావేశంలో సిపిఓ అశోక్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ బాలరాజు, పశు సంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, డిపిఓ నాగరాజు నాయుడు, జడ్పి సిఈఓ రామచంద్ర రెడ్డి, సర్వే ఏడి రూప్ల నాయక్, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, డిటిడబ్ల్యువో రామాంజనేయులు, డిఈఓ ప్రసాద్ బాబు, డిటిసి వీర్రాజు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, డ్వామా పిడి సలిం భాష, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్సీ శేషాద్రి శేఖర్, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, జిల్లా రిజిస్టర్ భార్గవ్, స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాప్ రెడ్డి, బిసి కార్పొరేషన్ ఈడి సుబ్రమణ్యం, డిసిఓ అరుణకుమారి, హౌసింగ్ పిడి శైలజ, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, పీఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, హెచ్ఎల్సి ఎస్ఈ రాజశేఖర్, మైన్స్ డిడి వెంకటేశ్వర్‌రావు, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాప్ రెడ్డి, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, ఎన్ఐసి డిఐఓ రవిశంకర్, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియజుద్దీన్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### దివంగత నేత నేదురుమల్లి జనార్దన్ రెడ్డి

# విగ్రహానికి స్థలం కేటాయించండి

- ◆ నెల్లూరు సిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కే సంజయ్ కుమార్



**నెల్లూరు,ఏప్రిల్ 21,(నవభూమి)::**ఉమ్మడి నెల్లూరు జిల్లా ప్రాంతానికి చెందిన మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని కోరుతూ ప్రజా సమస్యల పరిష్కారం వేదికలో జిల్లా కలెక్టర్,నగర మున్సిపల్ కమిషనర్ లకు కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఉపాధ్యక్షులు కే సంజయ్ కుమార్,ప్రధాన కార్యదర్శి సుధీర్ లు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర అధ్యక్షులు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు గతంలో ఆంధ్ర రాష్ట్ర మంత్రిగా,ముఖ్యమంత్రిగా (1990-92 ) పదవి బాధ్యతలు నిర్వహించి.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రజలకు ఎంతో సేవలు చేసిన మహానుభావుడు, అనేకమంది విద్యార్థులకు,ఉన్నత విద్య అందించే లా ప్రోత్సహించడమే కాకుండా పలు సామాజిక సేవలు అందించారని,నాలుగు చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించిన ఏకైక నెల్లూరు రాజకీయవేత్త, దేశ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ సభ్యులుగా ఎంతోమందిని చట్టసభలకు పంపి ర కేంద్ర,రాష్ట్ర మంత్రులుగా తీర్చిదిద్దిన రాజకీయ గురువు దివంగత నేత నేదుర మల్లి జనార్ధన్ రెడ్డిఅని కిరణ్ కుమార్ రెడ్డి కొనియాడారు.అలాంటి గొప్ప వ్యక్తికి సిటీ పరిధిలోని కూడలిలో విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించడం సముచితమని, నెల్లూరు నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఇందుకోసం ప్రత్యేక చొరవ తీసుకోవాలని విగ్రహం ఏర్పాటుకు అయ్యే ఖర్చులను నెల్లూరు నగర కాంగ్రెస్ కమిటీ ఏర్పాటు చేయగలరని,కాంగ్రెస్ పార్టీ తరపున విజ్ఞప్తి చేస్తున్నట్లు కిరణ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సిటీ ఉపాధ్యక్షులు ఇర్ఫాన్, రూరల్ ఇంచార్జ్ మల్లికార్జున్ రెడ్డి, ధనుంజయ్,సేవాదళ్ సుజాత,బద్రి,సమీర్,రాజశేఖర్ రెడ్డి,రసూల్, నూర్, చాంద్ భాషా,నెహెమ్యా, వరదా రెడ్డి,అంబేద్కర్, వెంకటేశ్వర రెడ్డి,లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# పంగిడిమ్మ చెరువులో మట్టి తవ్వకం

**నూజివీడు-నవభూమి :**నూజివీడు నియోజక వర్గంలో మట్టి మాఫియా బరి తెగించింది. గతంలో రైతు, గృహ వసరాలకు చెరువు ల్లో మట్టిని వినియోగించుకునేవారు. ఆ పేరుతో మట్టి మాఫియా చెరువుల్లో మట్టిని దూరప్రాంతాలకు, వెంచర్లకు విక్రయించేది. బయటకు పొక్కితే అక్రమ తవ్వకాలు ఆగిపోయేవి. కొద్ది నెలల నుంచి నూజివీడు నియోజకవర్గంలో మట్టి మాఫియా ఆగిరిపల్లి, నూజివీడు మండలాల్లో విస్తరిస్తోంది. ఆగిరిపల్లిలోని పలు గ్రామాలు, నూజివీడు మండలంలోని కొన్నంగుంట, బోర్వంచ, దేవరగుంట, జంగంగూడెం, రావిచర్ల, మొర్సపూడి గ్రామాల్లోని చెరువు మట్టి అక్ర మంగా తరలివెళుతోంది. అక్రమ తవ్వకాల గురించి గ్రామస్తులు రెవెన్యూ, మైన్స్ అధికారులకు సమాచారం అందించినా పట్టించుకోక పోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొద్ది రోజుల నుంచి ఆగిరిపల్లి మండలం ఈదర గ్రామ సమీపంలో వందెకరాల విస్తీర్ణం గల పంగిడమ్మ చెరువుపై మట్టి మాఫియా కన్నుపడింది. అధికార పార్టీ చోటా నాయకులు కొందరు చెరువులో మట్టి అమ్మకాలు చేపట్టి సమీప ఇటుక బట్టీలకు తరలిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.మట్టి హెూం డెలివరీ!ఆగిరిపల్లి మండల సమీపంలోని అనేక గ్రామాల్లో పెద్ద సంఖ్యలో ఇటుక బట్టీలు ఉన్నాయి. బట్టీల నిర్వాహకులు మట్టిని సుదూర ప్రాంతాల నుంచి సొంత వాహనాల్లో మట్టిని తెచ్చుకునేవారు..

## గోపన్నపాలెంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**దెందులూరు ఏప్రిల్ 21 నవభూమి :**స్కూల్ విద్యార్థులు అధిక వేడిలో ఆడుకో రాదని తద్వారా వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందని వడదెబ్బ ప్రాణాపాయమని కాబట్టి విద్యార్థులకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అసిస్టెంట్ మలేరియా అధికారి జే.గోవిందరావు సూచించారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గోపన్నపాలెం వైద్యాధికారి డాక్టర్ రోజా సూచన మేరకు గోపన్నపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వే సవికాలంలో తరచూ మనకు సంభవించే అనారోగ్య సమస్యలపై అవగాహన కల్పిస్తూ వేసవికాలంలో విద్యార్థులు,ప్రజలు ఎక్కువగా ఎదుర్కొనే అనారోగ్య సమస్యల్లో ఒకటైన వడదెబ్బ గూర్చి అవగాహన కల్పిస్తూ ఎండలో పనిచేయడం వలన, దూరప్రాంతాలు ప్రయాణించడం వల్ల, శరీరం నుండి నీరు చెమట రూపంలో బయటకు పోవడం వలన వడదెబ్బకు గురై అవకాశం ఉందని ఎక్కువగా చిన్న పిల్లలు, విద్యార్థులు, గర్భిణీ స్త్రీలు వయసులో పెద్దవారు వడదెబ్బను భారిన పడే అవకాశం ఉందని వడదెబ్బకు గురి కాకుండా "చేయవలసిన పనులు," "చేయకూడని పనులు " అధిక వేడిలో పనిచేయరాదని, కాటన్ దుస్తులు ధరించాలని, తలపగా, టోపీ,గొడుగు, ఎక్కువ ద్రవపదార్థాలు తీసుకోవాలని, నీడ ప్రాంతంలో పనిచేయాలని అవగాహన కల్పించాలని సూచించారు, అలాగే ఓఆర్ఎస్ ద్రావణం ఎలా కలపాలి ఎంత కలపాలి ఏ విధంగా తయారు చేయాలి ఏ వయసుకి ఎంత తీసుకోవాలి అనే విషయాలపై , %ూ=ూ% పాకెట్స్ లభించకపోతే ఇంటి వద్ద లభించే పదార్థాలతో ఏ విధంగా ఓఆర్ఎస్ ద్రావణం తయారుచేసుకోవచ్చు అవగాహన కల్పించారు అనంతరం విద్యార్థులకు డెంగు మలేరియా,పాంప్లెట్స్ పంపిణీ చేసి డెంగు జ్వరాలు, మలేరియా జ్వరాలు పట్ల అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రోజా లలిత %ఫీూఎజుూ% సత్యనారాయణ హెల్త్ సూపర్వైజర్ సుబ్రమణ్యం, హెల్త్ అసిస్టెంట్ మేక శ్రీనివాసరావు ఆరోగ్య కార్యకర్తలు బేబీ , ఆశా కార్యకర్త లక్ష్మి హై స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మాడుగుల బంగారు బందలో ఉపాధి హామీ కూలీలు పూడికతీత



**మాడుగుల ఏప్రిల్ 21 నవభూమి :**మాడుగుల : మండల కేంద్రం మాడుగుల స్థానిక నూకాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద గల బంగారుబంద చెరువు లో సోమవారం ఉదయం ఉపాధి హామీ పథకం నిధులతో జంగిల్ క్లియరెన్స్ పూడిక తీత పనులు ప్రారంభించారు. ముందుగా టీడీపీ పట్టణ అధ్యక్షులు రంజిత్ వర్మ , జనసేన నాయకులు రొబ్బా మహేష్ భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలు అందరూ సకాలం లో పనులకు హాజరయ్యి , పనులు వేగంగా పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు మరువాడ ఈశ్వర రావు , నాయుడు , మోది నాయుడు , ఈ ఆర్ పి కుమారి , ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.


## తూర్పుగోదావరి జిల్లాలో అర్హులైన వారికి సంక్షేమ పెన్షన్లను మంజూరుచేయాలి

**దళిత సేన రవి ప్రకాష్ విజ్ఞప్తి**



**తూర్పుగోదావరి-నవభూమి:**తూర్పుగోదావరి జిల్లా కలెక్టరేట్ రాజమండ్రిలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ లో భాగంగా శ్రీ ఆర్డిఓ గారిని దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జివరపు రవి ప్రకాష్ మరియు తూర్పుగోదావరి జిల్లాకు చెందినఅర్హులైన పెన్షన్ల దరఖాస్తుదారులు కలిసినారు ఈ సందర్భంగా రవి ప్రకాష్ మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లాలోని అర్హులైన వారికి సంక్షేమ పెన్షన్ లు అయినా వృద్ధాప్య పెన్షన్ మరియు డప్పు కళాకారులు పెన్షన్ చర్మకారుల పెన్షన్లను మంజూరు చేయాలని అందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని ఆర్టీవో గారికి విజ్ఞప్తి చేశారు అందుకు ఆర్డీవో గారు సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

## కేఎం జక్కీవుల్లా మృతికి అనంత నివాళి



**అనంతపురం, ఏప్రిల్ 21 నవభూమి :**మాజీ ఎంపీ సైఫుల్లా కుమారుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కేఎం జక్కీవుల్లా మృతికి వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సంతాపం తెలియజేశారు. సోమవారం నగరంలోని రాంనగర్‌లో ఉన్న ఆయన నివాసంలో జక్కీవుల్లా పార్థివదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. జక్కీవుల్లా ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ణి కోరుకుంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



## మూడు రోజుల ముందుగానే విద్యార్థుల 'బదలాయింపు'!

**ఏలూరు-నవభూమి :**ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల్లో ఒక్కరు కూడా ప్రైవేటు పాఠశాలలవైపు తరలిపోకుండా చేయడం, అదేసమయంలో కొత్తగా అడ్మిషన్ల సంఖ్యను పెంచుకునే లక్ష్యంలో భాగంగా సోమవారం నుంచి మూడు రోజులపాటు ప్రత్యేక ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహించాలని నిర్ణయించింది. ప్రతీ ఉపాధ్యాయుడు ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌లో పాల్గొనేలా ఆదేశాలు, మార్గదర్శకాలు జారీచేసింది. దీనికి ఎంఈవోలు, స్కూల్స్ హెచ్‌ఎంలను పర్యవేక్షకులుగా బాధ్యతలు అప్పగించింది. ఆ ప్రకారం ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుంచి తొమ్మిదో తరగతి వరకు చదువుతున్న బాలబాలికలను తదుపరి పైతరగతుల్లో సోమవారం నుంచి బుధవారం వరకు కూర్చోబెట్టే బాధ్యతలను క్లాసు టీచర్లకు నిర్దేశించింది. ప్రస్తుత విద్యాసంవత్సరానికి చివరి పనిదినం బుధవారమేనన్న విషయం విధితమే. ఆ వెంటనే వేసవి సెలవులు ఉంటాయి. ఈ విధంగా వేసవి సెలవులకు ముందే తదుపరి పైతరగతుల్లో విద్యార్థులను కూర్చోబెట్టడంతో పాటు, వార్షిక పరీక్షల ప్రోగ్రెస్ రిపోర్టులను బాలబాలికల తల్లిదండ్రులకు ఇవ్వాలని సూచించింది. కొత్త క్లాసుల్లో కూర్చున్న విద్యార్థులంతా వేసవిసెలవులు ముగిసిన అనంతరం పాఠశాలలు పునఃప్రారంభమయ్యే రోజున (జూన్12) ప్రమోటైన క్లాసులోనే కూర్చునేలా పర్యవేక్షించాల్సిన బాధ్యతలు టీచర్లే తీసుకోవాలని కోరింది.

### ప్రజల నుండి వచ్చే అర్జీలకు జిల్లా అధికారులు సానుకూలంగా

# స్పందించి నాణ్యమైన పరిష్కార మార్గాన్ని చూపాలి

- అనంత ఆణిముత్యాల ఎడ్యుకేషన్ సొసైటీకి రూ.1,34,116 మెగా చెక్ అందించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్
- అనంత ఆణిముత్యాల ఎడ్యుకేషన్ సొసైటీకి పదివేల రూపాయల విరాళం అందజేసిన జిల్లా కలెక్టర్



**అనంతపురం, ఏప్రిల్ 21 నవభూమి :**రాప్తాడు మండల పరిధిలోని ప్రసన్నాయనపల్లి గ్రామం వద్దనున్న ఆర్.జె.సి కల్యాణ మండపంలో రాప్తాడు మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించగా, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ తో కలిసి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పాల్గొని ప్రజల నుంచి 407 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని తీసుకువచ్చారని, ఎటువంటి సమస్యలు లేకుండా అర్జీలను పరిష్కరించాలని ఆదేశించారన్నారు. ప్రజల నుండి వచ్చే అర్జీలకు జిల్లా అధికారులు సానుకూలంగా స్పందించి నాణ్యమైన పరిష్కార మార్గాన్ని చూపాలన్నారు. జిల్లా కేంద్రంతోపాటు నియోజకవర్గాలలో, మండలాల్లో కూడా పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని, అందులో భాగంగా ఈ రోజున రాప్తాడు మండల పరిధిలో పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అర్జీలలో క్లుప్తంగా సమస్యను తెలియజేయాలని, సమగ్రంగా అర్జీ అందిస్తే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పీపుల్స్ ఫస్ట్ (ప్రజలే ముందు) అని గౌరవ ముఖ్యమంత్రి చెప్పడం జరిగిందని, ఈ నేపథ్యంలో గతంలో చాలామంది కలెక్టర్ ఫోన్ నెంబర్ కు ఫోన్ చేయటము, మెసేజ్ చేయడం జరుగుతూ ఉండేవని, వారి సమస్యలను పరిష్కరించేందుకు కొన్ని ఇబ్బందులు , ఆలస్యం జరిగేవని, అందువల్ల సోషల్ మీడియా ఒక టీం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఒక కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, వీటి ద్వారా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని, మంచి స్పందన వచ్చిందని తెలిపారు. వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలు ప్రజల నుంచి రావడం జరుగుతున్నదని, వచ్చిన సమస్యలను కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా రీచ్ అవుట్ అయ్యి ఆయా శాఖలకు సమస్యను తెలియజేస్తారని, వాటిని ఆయా శాఖల అధికారులు చూసి వాటికి సంబంధించిన నివేదికలను, చర్యలను, ఫోటోల ఆధారంగా తయారుచేసి తిరిగి పంపడం జరుగుతున్నదని తెలిపారు. ఈ విషయమై జిల్లాలోని అధికారులు మంచి స్పందనతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు అభినందించారు. ఈ పరిష్కరించిన అంశాలను పోస్ట్ చేయడం జరుగుతున్నదని, అలాగే వారు రెస్పాండ్ కూడా అవుతున్నారని తెలిపారు. ప్రజల నుండి వచ్చే అర్జీలను, సమస్యలను జిల్లా అధికారులు సానుకూలంగా స్పందించాలని, చాలాకాలంగా ఉన్నటువంటి అర్జీలను, సమస్యలను పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా అధికారులందరూ టూర్ డైరీలను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సబ్మిట్ చేయాలన్నారు. ప్రముఖ దినపత్రికలలో వచ్చు ప్రతికూల వార్తలకు సంబంధించి వాటిని పరిశీలించి రీజాయిండర్ నేరుగా డిపిఆర్ఓకు పంపాలని తెలిపారు. ఈనెల 23వ తేదీన జిల్లాస్థాయిలో 'పోషణ పక్వాడ' కార్యక్రమాన్ని చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. ప్రతి వారంలో ఒకరోజు అంగన్ వాడి కేంద్రాన్ని పర్యవేక్షించాలని, అంగన్వాడీ కేంద్రాన్ని పర్యక్షించే ప్రొఫార్మాను నియోజకవర్గ ప్రత్యేక అధికారికి షేర్ చేయాలని వారు అంగన్వాడి కేంద్రాలను పర్యవేక్షించాలని తెలిపారు. ప్రతి పంచాయతీ, ప్రతి వార్డు నందు ప్రతిరోజు శానిటేషన్ కు సంబంధించిన పనులు పూర్తి చేయాలని తెలిపారు. వచ్చే శనివారం నాడు అందరూ మున్సిపల్ కమిషనర్లు, శానిటేషన్ చూసే సిబ్బంది, కమ్యూనిటీ సెక్రటరీలతో డోర్ టు డోర్ కలెక్షన్, ప్రాసెసింగ్, కావలసిన ఇక్విప్మెంట్, ఫండ్స్ తదితర అంశాలపై సమావేశం నిర్వహించడం జరుగుతుందని, నివేదికలు తయారు చేసుకోవాలని మున్సిపల్ అధికారులకు తెలిపారు. కార్పొరేషన్ మరియు మున్సిపాలిటీ పరిధిలో గతంలో ఆర్ఆర్ఆర్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, అవి చాలా చోట్ల పనిచేయడం లేదని, ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం దానిని పనిచేసే విధంగా చూడాలన్నారు. కార్పొరేషన్, మున్సిపాలిటీ పరిధిలో కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ లకు స్వచ్ఛ భారత్ మిషన్ లో మాట్లాడడం జరిగిందని, మనకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందని మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలో రెండవ స్థాయి మూడవ స్థాయి ఎంత నిల్వ ఉంచగలుగుతారో దీనికి సంబంధించి నివేదికలు ఈరోజు పంపాలని మున్సిపల్ అధికారులకు తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆవరణంలో ఎలక్ట్రానిక్ డిస్ప్లే బోర్డును సెంట్రల్ ఫండ్స్ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా అన్ని మున్సిపల్ పరిధిలో ఇలాంటి ఎలక్ట్రానిక్ డిస్ప్లే బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. వీటిలో రాగల 24 గంటల్లో వాతావరణ పరిస్థితులను, ప్రభుత్వ పథకాల వీడియోలను, పోస్టర్లను ప్రదర్శించవచ్చునని, వీటిని వెంటనే ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్, శక్తి యాప్ కు సంబంధించి డోర్ టు డోర్ సర్వే నిర్వహించాలని, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు మీ ఏరియాలలో హోర్డింగులు పెట్టాలని, ఇప్పటికే పోస్టర్లను ఇవ్వడం జరిగిందని, అలాగే కరపత్రాలను ఇంటింటికి చేరే విధంగా చూడాలన్నారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ మాట్లాడుతూ.. రాప్తాడు నియోజకవర్గం చెందిన ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రాప్తాడు నియోజకవర్గం మండల పరిధిలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమానికి రాప్తాడు నియోజకవర్గం ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి తమ సమస్యలను తెలియజేయడం జరిగిందని, వీటిలో ఎక్కువ భూ సమస్యలు, నీటి సమస్యలు, పింఛన్ కావాలని, ఇండ్ల పట్టాలు, రేషన్ కార్డులు, ఇండ్లు కావాలని, ఇలా పలు రకాల సమస్యలతో అర్జీదారులు వచ్చారని, వాటిని జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడి కొన్ని సమస్యలను పరిష్కరించే విధంగా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, అలాగే మిగిలిన సమస్యలను కూడా త్వరితగతిన పూర్తి చేసేందుకు జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే జిల్లా కలెక్టర్ వచ్చిన ప్రతి అర్జీదారులతో ఓపికతో సావధానంగా వినడం జరిగిందని, అలాగే అనంతపురం జిల్లాలో మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా అభినందించదగ్గ విషయమని తెలిపారు. జిల్లా కేంద్రానికి గ్రామాలలో, మారుమూల పల్లెల ప్రాంతాల నిరుపేద ప్రజలకు వారి సమస్యలను తెలియజేయుటకు వ్యయప్రయాసలు పడి వస్తున్నారనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ఏ మండలాల పరిధిలో



ఉన్న సమస్యలను ఆ మండలాలలో తెలియజేసే విధంగా ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, తద్వారా పేద ప్రజలు వారి సమస్యలను తెలియజేసేందుకు మంచి అవకాశం కల్పించడం జరిగిందన్నారు. అలాగే రెవెన్యూ ఇతర శాఖల సంబంధించిన పలు రకాల సమస్యలను ఈ నియోజకవర్గ ప్రజలు జిల్లా కలెక్టర్ తెలియజేయడం జరిగిందని, వారు ఈ సమస్యలను ప్రభుత్వం, జిల్లా అధికారులతో చర్చించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. అనంత ఆణిముత్యాల ఎడ్యుకేషన్ సొసైటీకి రూ. 1,34,116 మెగా చెక్ ను జిల్లా కలెక్టర్ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ చేతుల మీదుగా అందజేత : అనంతపురం ఉమ్మడి జిల్లాలో 2009 సంవత్సరంలో నిరుపేద విద్యార్థుల సహాయార్థం అప్పుడున్నటువంటి జిల్లా కలెక్టర్ గారు అనంత ఆణిముత్యాలు ఎడ్యుకేషనల్ సొసైటీ ఏర్పాటు చేయడం జరిగిందని, అప్పట్లో సిఎస్ఆర్ ఫండ్స్, కార్పొరేట్ ఫండ్స్, అందరు జిల్లా అధికారులు, ఉద్యోగులు విరాళాలతో దాదాపు అప్పటికి 54 లక్షల రూపాయలు ఉండేవని, మధ్యలో కొంతమంది పేద విద్యార్థులకు సహాయం చేసిన తర్వాత కొంత మొత్తంలో డిపాజిట్ గా నిల్వ ఉన్నదని, ఇది ఏర్పాటు చేసినప్పుడు కొన్ని రోజులు చాలా బాగా జరిగిందని, గత కొన్ని రోజులుగా దాదాపు ఆరు ఏడు సంవత్సరాల నుండి ఈ అకౌంట్ ఇన్ ఆక్టివేట్ అయిందని, దీనిని ఇప్పుడు ఆక్టివేట్ చేయడం జరిగిందని, ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో ఏడుగురు విద్యార్థినీ విద్యార్థులు ఇప్పటికే లబ్ది పొందడం జరిగిందని, గతంలో దీనిని కలెక్టర్ మరియు ఉమ్మడి జిల్లాలోని ఉద్యోగుల నుండి విరాళాలు సేకరించడం జరిగిందని, అలాగే ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలనే ఉద్దేశంతో దీనిని రియాక్టివేట్ చేయాలనే ఉద్దేశంతో ఈ కమిటీ జిల్లా కలెక్టర్ చైర్మన్ జాయింట్ కలెక్టర్ సెక్రటరీగాను, ఏవో కలెక్టరేట్ ట్రెజరర్%ఒ% కన్వీనర్ గాను, నోడల్ అధికారిగా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి కొనసాగుతారని తెలిపారు. ఈ అనంత ఆణిముత్యాలుకు సంబంధించి విరాళాల సేకరణకు కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని, ఈ కార్యక్రమానికి నా వంతుగా సహాయంగా 10 వేల రూపాయలను ఈ రోజున ఇవ్వడం జరిగిందని, అలాగే ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్, జిల్లాలోని అధికారులు అందరూ మీ వంతు సహాయం అందించాలని కలెక్టర్ తెలిపారు. పేదరికంలో ఉన్నటువంటి విద్యార్థినీ విద్యార్థులకు కోచింగులు, కార్పొరేట్ స్కూళ్లు మరియు కాలేజీలలో విద్యను అభ్యసించడానికి ఈ అనంత ఆణిముత్యాల కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, గత కొంతకాలంగా దీనికి సంబంధించిన నిధులు ఉన్న లబ్ధిదారులను గుర్తించకపోవడం, అకౌంటును వినియోగించకపోవడం వలన అకౌంట్ ఇన్ ఆక్టివేట్ కావడం జరిగిందని, ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలనే ఉద్దేశంతో ఈ అకౌంట్ ను ఆక్టివేట్ చేసి, విరాళాలను సేకరించి, కమిటీ ద్వారా లబ్ధిదారులను గుర్తించి, కమిటీ ద్వారా వారిని నిర్ణయం తీసుకొని నెలలో మొదటి శుక్రవారం నాడు అనంత ఆణిముత్యాలు కార్యక్రమం ద్వారా పంపిణీ చేయాలని ఉద్దేశంతో ఒక సంవత్సరం పాటు షెడ్యూల్ కూడా విడుదల చేయడం జరిగిందని తెలిపారు.

## ఉర్దూ పాఠశాలని ఎంపీయుపి పాఠశాలల్లో విలీనం చేయవద్దు

**ఉర్దూ పాఠశాలని యథావిధిగా కొనసాగించాలి**

**ఉర్దూ పాఠశాల చైర్మన్ పఠాన్ షానవాజ్**





**నెల్లూరు,ఏప్రిల్ 21, (నవభూమి):** నెల్లూరు జిల్లాలోని ఏఎస్ పేట మండల కేంద్రంలో ఉన్న ఉర్దూ పాఠశాలను ఎంపీయూపీ పాఠశాలలో విలనం చేయవద్దని కోరుతూ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ కు ఉర్దూ పాఠశాల చైర్మన్ పఠాన్ షానావాజ్,పఠాన్ సందాని ఖాన్,ఎస్ ఎం బాషా అలియాస్, గండువారిపల్లి భాష, పలువురుతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉర్దూ పాఠశాల చైర్మన్ పఠాన్ షానావాజ్ మాట్లాడుతూ ఏఎస్ పేట మండల కేంద్రంలో ఉన్న ఉర్దూ పాఠశాలని ఎంపీయూపీ పాఠశాలలో విలనం చేయవద్దని.. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందించడం జరిగిందన్నారు. ఉర్దూ పాఠశాలను ఎంపీయూపీ పాఠశాలలో విలీనం చేయడం వలన ఉర్దూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అందరూ ఎంతో నష్టపోతారని. ఈ పాఠశాల కనీసం 70సంవత్సరాల నుండి ఎంతోమంది విద్యార్థులు ఎన్నో రంగాలలో ఉన్నతస్థాయికి ఎదిగారని గుర్తు చేశారు. అలాగే ముస్లిమ్స్ జనాభా ఎక్కువ ఉన్న ఏఎస్ పేటలో ఉర్దూ పాఠశాల ఎంతో అవసరం అన్నారు. ఉన్నతధికారులు ఈ విషయంపై స్పందించి.. ఉర్దూ పాఠశాలని విలనాన్ని ఆపి.. యధావిధిగా ఉర్దూ పాఠశాలను కొనసాగించాలని కోరారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వేగేశన



**బాపట్ల-నవభూమి :**పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద కనమాల నాగరాజు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ,పార్టీ నాయకులుతో కలిసి ప్రారంభించారు. అనంతరం పిట్టలవానిపాలెం మండలం దేగలవారిపాలెం గ్రామంలో బురకాయ అంకమ్మ వారి నూతన దేవాలయ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనమాల నాగరాజు,మందపాటి ఆంధ్రేయ, దగ్గుమల్లి కిరణ్ కుమార్, కూచిపూడి ఝాన్సీ రాణి మండల పార్టీ అధ్యక్షులు అఫ్జల్, వెంకటపతిరాజు, నరసరాజు,డేగల శ్రీనావాసరెడ్డి, ఏడు కొండలురెడ్డి,దేగల శ్రీనావాసరెడ్డి, సుబ్బారెడ్డి తెలుగుదేశంపార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తోట రఘురామయ్యకి నివాళులర్పించిన ఎమ్మెల్యే వేగేశన



**బాపట్ల-నవభూమి :**పట్టణంలోని కొత్రావారి వీధికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తోట నారాయణ తమ్ముడు తోట రఘురామయ్య మరణించగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తోట రఘురామయ్య వారి కుటుంబ సభ్యులకు తెలుగుదేశంపార్టీ అండగా ఉంటుందని బరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తోట నారాయణ,మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి,మందపాటి ఆంద్రేయ,అంకాల శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలపై అవగాహన సదస్సు

**భూసార పరీక్షలు చేయించుకోండి**

**అధిక దిగుబడులు సాధించండి**

**వ్యవసాయ అధికారి రామ్మోహన్**

**మర్రిపాడు నవభూమి :**మండల కేంద్రమైన మర్రిపాడు లో మండల వ్యవసాయ శాఖ కార్యాలయం లో వ్యవసాయ అధికారి రామ్మోహన్ ఆధ్వర్యంలో లో భూసార పరీక్షల పై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసార పరీక్షలు చేయించుకోవడం వల్ల పోషకాలు ఎంత మోతాదులో ఉన్నాయో తెలుసుకొని వాటి ఆధారంగా ఎరువులు వేసుకున్నట్లయితే ఎరువు ఖర్చు తగ్గి అధిక దిగుబడులు సాధించవచ్చు అని ఆయన అన్నారు అదేవిధంగా మట్టి నమూనాలు గ్రామాలలో సేకరించేటప్పుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, వాటి యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. అంతేకాకుండా ప్రతి యొక్క రైతులు మీ యొక్క గ్రామాలలోని వ్యవసాయ సహాయకులు వి. ఏ.ఏ లని సంప్రదించాలన్నారు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిఏలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు వేగంగా చేపట్టాలి



**బాపట్ల - నవభూమి :** చీరాల నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా చేపట్టాలని,బీచ్‌లను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. చీరాల నియోజకవర్గంలో అభివృద్ధి పనులు,పర్యాటక ప్రాంతం అభివృద్ధిపై జిల్లా స్థాయి అధికారులతో సోమవారం చీరాల పురపాలక సంఘం కార్యాలయంలో కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం చీరాల స్మశాన వాటికను కలెక్టర్, జేసీ,ఎమ్మెల్యే పరిశీలించారు. చీరాలలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి రూ. 10.2 కోట్ల నిధులతో జల జీవన్ మిషన్ కింద పనులు చేపడతామని జిల్లా కలెక్టర్ అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి సరఫరా కొరకు రూ. 60 లక్షలు ఆర్ డబ్ల్యుఎస్ ద్వారా మంజూరు చేస్తామన్నారు. చీరాల పరిధిలోని అయిదు ఎత్తిపోతల పథకాలు మరమ్మతులు చేయడానికి యుద్ధప్రాతిపదికన ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 8.25 కోట్లతో అభివృద్ధి పనులు చేయడానికి నిధులు కేటాయింపులు జరగ్గా అదనంగా మరో రూ. 1.75 కోట్ల నిధులు వెచ్చిస్తామన్నారు. డిఎంఎఫ్ కింద మరో రూ.రెండు కోట్ల నిధులు బీచ్ అభివృద్ధికి మంజూరు చేస్తామన్నారు. వివిధ శాఖలు,ఆయా పథకాల ద్వారా మరో రూ.రెండు కోట్లతో అభివృద్ధి పనులు చేపడతామన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ. 1.50 కోట్లతో చీరాల పట్టణంలో మురికి నీటి వ్యవస్థ అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం పథకాలు,నిధులను వెచ్చించడానికి పరిశీలిస్తామన్నారు. రూ. 150 కోట్లతో చీరాలలో ఫిషింగ్ హార్బర్ నిర్మించడానికి తయారు చేసిన డిపిఆర్‌ను యుద్ధ ప్రాతిపదికన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు పంపాలన్నారు. చీరాల వాడరేవు,రామాపురం బీచ్‌లలో బయో టాయిలెట్స్ నిర్మిస్తామన్నారు. పర్యాటక రంగంగా మారనున్న బీచ్‌ల వద్ద రక్షణ చర్యలు పెంచాలని పోలీస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రైల్వే ట్రాక్‌పై ఆర్ఓబి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. మసీద్ సెంటర్లో,పేరాల రైల్వే గేట్ వద్ద ట్రాఫిక్ ను నియంత్రించాలన్నారు. చీరాల పట్టణంలో నిరుపేదలకు ఇంటి స్థల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అభివృద్ధి పనుల వేగంగా చేపట్టడానికి కొన్నిటికి ప్రతిపాదనలు పంపడం,కొన్నిటికి టెండర్లు పిలవాలని,మరికొన్ని పనులు ప్రారంభించాలని అధికారులకు మార్గ నిర్దేశం చేశారు. పనులలో జాప్యం చేయరాదని అధికారులకు సూచనలు చేశారు. ప్రతి నెల రెండు రోజులు నియోజకవర్గస్థాయిలో పీజీ ఆర్ఎస్ నిర్వహిస్తామని తెలిపారు. అదే క్రమంలో నియోజకవర్గాల అభివృద్ధిపై అధికారులతో సమీక్ష చేస్తామన్నారు. చీరాల నియోజకవర్గంలో మరుగు నీటి వ్యవస్థను అభివృద్ధి చేయాలని చీరాల ఎమ్మెల్యే మాలకొండయ్య జిల్లా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కాల్వల నిర్వహణ అధ్వానంగా ఉందని,నూతనంగా కాల్వలు నిర్మించాలన్నారు. స్మశాన భూమి ఆక్రమణకు గురవుతుందని,తక్షణమే ఆక్రమణలు తొలగించాలన్నారు. కాల్ మనీ తరహాలో వడ్డీ వ్యాపారులు ప్రజల నుంచి అధిక వడ్డీలు వసూలు చేస్తున్నారని,వాటిని నియంత్రించాలని కోరారు. దెబ్బతిన్న రహదారులు నిర్మించాలన్నారు. ఇంటి స్థలాలు లేక పేదలు కాల్వల గట్లపై నివాసం ఉంటున్నారని కలెక్టర్‌కి వివరించారు. విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయం ఏర్పడుతుందని,సరిగా సరఫరా జరగడం లేదని,నియోజకవర్గంలో రెండు విద్యుత్ సబ్ స్టేషన్లు నిర్మించాలన్నారు. ఫిషింగ్ హార్బర్,హ్యాండ్ లూమ్ పార్క్‌ల నిర్మాణాలు చేపట్టాలన్నారు. జగనన్న కాలనీలలో ఖాళీ స్థలాలను నిరుపేదలకు కేటాయించాలన్నారు. ఉపాధి హామీ పథకం నిధులు అదనంగా కేటాయించి,అభివృద్ధికి సహకరించాలని కోరారు. చీరాలలో తాగు నీటి సమస్య అధికంగా ఉందని,శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విన్నవించారు. 3000 మంది మహిళలకు కుట్టు శిక్షణలు ఇవ్వడానికి ప్రణాళికలు రూపొందించామన్నారు. చీరాల నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి జరిగేలా సహకరించాలని కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్,చీరాల పురపాలక సంఘం చైర్మన్ జంజనం శ్రీనివాసరావు,జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్‌గౌడ్,ఆర్డీవో చంద్రశేఖర్,మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**నిర్దిష్ట గడువులోగా రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలి**

**అధికారులను హెచ్చరించిన జిల్లా కలెక్టర్ ఆనంద్**



**నెల్లూరు,ఏప్రిల్ 21,(నవభూమి)::**భూ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వుంటే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ అధికారులను హెచ్చరించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు,డిపివో శ్రీధర్‌రెడ్డి, జడ్పీ సిఇవో విద్యారమ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను జాప్యం లేకుండా వెంటనే పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు,ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారంపై ఆయాశాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు.



నవభూమి
www.navabhoomi.in
8 హైదరాబాద్ మంగళవారం 22,ఏప్రిల్ 2025

# రెగ్యులేటర్‌ల కథ కంచికేనా ?

**భీమవరం-నవభూమి :**వైసీపీ హయాంలో మూడు రెగ్యులేటర్‌లు నిర్మించను న్నట్టు హడావుడి చేశారు. దాదాపు రూ.420 కోట్లతో అంచనాలు వేశారు. టెండర్‌లు పిలిచారు. కాంట్రాక్టర్‌లు స్పందించ లేదు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రారంభానికి నోచుకోని పనులను రద్దు చేశారు. ఆ క్రమంలో ఉప్పుటేరుపై రెగ్యులేటర్‌ల ప్రతిపాదనలు తెరమరుగయ్యాయి. వేసవిలో కొల్లేరు నీరు నిల్వ ఉండాలంటే దుంపగడప వద్ద ఒక రెగ్యులేటర్ అవసరం ఉందని గుర్తించారు. అలాగే సముద్ర ముఖద్వారం వద్ద ఉప్పుటేరు కలిసే ప్రాంతంలో రెగ్యులేటర్ నిర్మిస్తే సముద్రపు నీరు ఎగదన్నకుండా ఉంటుంది. తద్వారా ఉప్పుటేరుకు ఇరువైపులా డెల్టా ప్రాంతాన్ని ఉప్పుకయ్యగా మారకుండా పరిరక్షించే అవకాశం ఉంటుంది. కొల్లేరులో వరద నీరు అంతా ఉప్పుటేరు ద్వారానే సముద్రంలో కలుస్తుంది. వాస్తవానికి వైసీపీ హయాంలో మోళ్లపర్రు వద్ద రెగ్యులేటర్‌ను నిర్మించేందుకు అప్పటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. కానీ పనులు చేపట్టలేదు. కూటమి ప్రభుత్వంలో గత ప్రతిపాదనలు రద్దయిపోయాయి. కొత్తగా మళ్లీ రెగ్యులేటర్‌లపై దృష్టి సారించాలి. ఆక్రమణ చెరలో ఉప్పుటేరుఉప్పుటేరుపై రెగ్యులేటర్‌ల నిర్మాణాలు ప్రతిపాదనలకే పరిమితమవుతున్నాయి. ఈ క్రమంలో ఉప్పుటేరు ఆక్రమణలకు గురవుతోంది.



క్రమేపీ పిల్ల కాలువగా మారిపోతోంది. అధికార యంత్రాంగం కూడా దీనిని పెద్దగా పట్టించుకోవడం లేదు.ఉప్పుటేరు ఆక్రమణలు కూడా డెల్టా ప్రాంతానికి ముప్పుగా మారనుంది.

## పిడుగుపాటుకు వరి కుప్ప దగ్ధం: రైతును ఆదుకోవాలి

### సిపిఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ



**బాపట్ల – నవభూమి :** సెంటు సాగు భూమి లేక కుటుంబ పోషణ కోసం కౌలుకు తీసుకుని పొలం సాగు చేస్తున్న కర్షకుని కష్టం పకృతి ఆవిరి చేయటం అత్యంత బాధకరమని ప్రభుత్వం ఏ షరతులు లేకుండా తక్షణమే రైతును ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బాపట్ల మండలం మూలపాలెం గ్రామంలో ఇటీవల ఆకాల వర్షానికి పిడుగుపడి కౌలు రైతు రేగులగడ్డ వినయ్‌కుమార్ కుటుంబాన్ని సింగరకొండ పరామర్శించి జరిగిన ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. భార్యభర్తలు ఇరువురు కూలీ పనులు చేసుకుంటూ ముగ్గురు పిల్లలను చదివించుకుంటున్నామని కౌలుకు సాగు చేసిన పోలంలో రెండు ఎకరాల వరి కుప్ప పూర్తిగా దగ్ధమైందని వివరించారు. ఈ సందర్భంగా సింగరకొండ మాట్లాడుతూ అన్నదాత ఆవేదనను చూసి ఈ క్రాప్ నమోదు,కౌలు రైతుకార్డుకు ముడి పెట్టకుండా బాధిత రైతుకు ఆర్థిక సాయం అందించాలన్నారు. ప్రభుత్వం నుంచి ఏ సాయం అందలేదని వీఆర్వో,ఏవో వచ్చి వివరాలు నమోదు చేసుకుని వెళ్లారని కౌలు రైతు తెలిపారన్నారు.వరికుప్ప దగ్ధమై వారం రోజులు గడుస్తున్నా అధికారులు ఆర్థిక సాయం ఇవ్వకపోవటం ఏమిటనీ ప్రశ్నించారు. కళ్ళ ముందు దగ్ధమైన ఘటన కనిపిస్తున్న వరి గింజలన్నీ పూర్తిగా కాలిపోయి బూడిద్కైన అధికారులు ఉదాసీనతగా వ్యవహరించటం బాధకారం అన్నారు. అగ్నిమాపక వాహనం అందుబాటులో లేకపోవడంతో వరికుప్ప పూర్తిగా కాలిపోయిందని జిల్లా కేంద్రంలో మరో వాహనాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు త్వరితగతిన రైతుకు ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు.

## పేదవాళ్లు ఇచ్చిన అర్జీలకు గౌరవం ఇచ్చి తగిన పరిష్కారం చూపించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, ఏప్రిల్ 21 నవభూమి :**పేదవాళ్లు ఇచ్చిన అర్జీలు చాలా పవిత్రమైనవని, అర్జీలకు గౌరవం ఇచ్చి తగిన పరిష్కారం త్వరితగతిన చూపించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు.సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ రూమ్ మరియు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ కు సంబంధించి తాను క్షేత్రస్థాయిలో పర్యటించడం జరిగిందని, అయితే పిజిఆర్ఎస్ సమస్యల పరిష్కారం తగిన విధంగా లేదని, సరైన ప్రణాళిక ప్రకారం అర్జీలను ఎవరికి రాశామో ఆ అధికారికే వెళ్లేలా చూడాలన్నారు. తాను క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్ళినప్పుడు ఇచ్చిన అర్జీలు, చాంబర్ వద్ద ఇచ్చిన అర్జీలను పిజిఆర్ఎస్ లో ఈ-ఫైల్ చేసి ఎక్కించాలని, వాటికి ఈ ఫైల్ నెంబర్ ఇవ్వాలన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ సభ్యులు, పీజిఆర్ఎస్ సిబ్బంది ఒక వ్యవస్థ ఏర్పాటు చేసుకొని సమస్యకు పరిష్కారం ఇవ్వాలన్నారు. అర్జీలకు ఎలాంటి పరిష్కారం చూపించలేదు అనేది ఎక్కడా ఉండరాదని, వచ్చిన అర్జీకి సంబంధించి ఏ అధికారికి ఎండార్స్ చేసామో ఆ అధికారికి పంపించాలని, దీనిని రోజు ఫాలో అప్ చేయాలన్నారు. వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కారం చేయాలన్నారు. వచ్చేవారం జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల అధికారులు, ఆయా శాఖల నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఇందుకు అధికారులంతా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో సిపిఓ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిటిసి వీర్రాజు, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ రూమ్, పిజిఆర్ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర ప్రదేశ్ అభివృద్ధి దాత నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు

### నిండు నూరేళ్లు సుఖ: సంతోషాలతో జీవించాలి

### ఆనం వీర అభిమాని దుద్దిగుంట శ్రీనివాసులు రెడ్డి

**మర్రిపాడు, నవభూమి :**ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దాత నవ్యాంధ్రప్రదేశ్ సృష్టికర్త అమరావతి రూపకల్ప ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ధర్మదాయ దేవదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు దుద్దుగుంట శ్రీనివాసులు రెడ్డి కుటుంబం సంక్షేమంలో ఇర్లపాడు లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు ముందుగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు ఈ సందర్భంగా ఆనం రామనారాయణరెడ్డి వీర అభిమాని దుద్దుగుంట శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వయసుతో పని లేకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి వైపు కోసం ఆయన నిరంతరం కష్టపడడంలో ఆయనకు ఆయన సాటి అని నిరూపించుకున్నారు అలాగే ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటున్నా ఈ కార్యక్రమంలో పాల ఉత్పత్తిదారులు టిడిపి అభిమాని శ్రీనివాసులు రెడ్డి (పోస్ట్)అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా నియోజకవర్గ స్థాయిలో

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక





**బాపట్ల-నవభూమి :**ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్నీ నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు.సోమవారం చీరాల మున్సిపల్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం కొండయ్య నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు.జిల్లాలో గిరిజన ప్రజలు విభిన్న ప్రతిభావంతుల సమస్యలను పరిష్కరించడానికి ప్రతి మూడవ శుక్రవారం ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాలేని గిరిజన ప్రజలు,మహిళలు,విభిన్న ప్రతిభావంతుల కోసం నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన చెప్పారు.చీరాల నియోజక వర్గంలో భూములకు సంబంధించి ఇంటిని స్థలాలు, గృహ నిర్మాణాలు,పెన్షన్లు గురించి పోలీస్ శాఖకు సంబంధించిన అర్జీలు ఎక్కువగా వచ్చాయన్నారు.ఓడరేవు పంచాయితీ సిద్దార్ కాలనీలో నిలిచి పోయిన గృహ నిర్మాణాలను ప్రభుత్వ శ్రద్ధ తీసుకొని పూర్తి చేయాలని ప్రజలు కోరారని ఆయన చెప్పారు.గృహ నిర్మాణ శాఖ అధికారులను పరిశీలించి రెండు రోజుల్లో నివేదికలు ఇవ్వాల్సిందిగా అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు.చీరాలలో కొంతమంది గిరిజనులు స్మశాన స్థలములో నివాసాలు ఉంటున్నారని వాటిని పరిశీలించి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు.-చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం కొండయ్య మాట్లాడుతూ చీరాల నియోజకవర్గ కేంద్రంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గ స్థాయిలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాలకు జిల్లా స్థాయి అధికారులు రావడం వల్ల సమస్యలు వెంటనే పరిష్కారం పరిష్కారం అవుతాయని చెప్పారు.చీరాల నియోజకవర్గంలో ఖాళీ భూములను గుర్తించి పేద ప్రజలకు ఇంటిని స్థలాలు ఇవ్వడానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా రెవిన్యూఅధికారి జి. గంగాధర్ గౌడ్,జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్,డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి,మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాధమాధవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ,జిల్లాసాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా,చీరాల రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్,చీరాల తాసిల్దార్ గోపికృష్ణ,వేటపాలెం తహసీల్దార్ పార్వతి తదితరులు పాల్గొన్నారు.



## లే అవుట్ల క్రమబద్ధీకరణలో నిబంధనలు పాటించాలి

**బాపట్ల - నవభూమి :** లేఅవుట్ల క్రమబద్ధీకరణలో నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో బాపట్ల మున్సిపాలిటి,బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోని అక్రమ లే అవుట్‌లపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ,బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు పాల్గొన్నారు.2019 నుండి మున్సిపాలిటీ,అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోని అక్రమ లే అవుట్లను గుర్తించి వివరాలు తెలపాలని ప్రభుత్వం ఆదేశించిందని దానికి సంబంధించి మున్సిపాలిటీ,బావుడా పరిధిలోని తొమ్మిది మండలాలలో మొత్తం 183 లేఅవుట్లను గుర్తించి వాటి వివరాలను డిటిసిపికి పంపటమైనదని,వివరాలను పత్రికలలో ప్రచురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు.అందులో 86 లే అవుట్లను 22ఎ కింద గుర్తించి రిజిస్ట్రేషన్ కాకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్,స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌కు పంపినట్లు తెలిపారు. మిగిలిన లే అవుట్లను సబ్ డివిజన్లుగా చేసి పంపాలని వాటిని తిప్పి పంపారని కలెక్టర్‌కు వివరించారు.183లే అవుట్ల క్రమబద్ధీకరణకు సాధ్యాసాధ్యాలపై జిల్లా కలెక్టర్ అధికారులను ఆరా తీశారు.కొత్త లేఅవుట్ల అనుమతులకు వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి నిబంధనల మేరకు అనుమతులు మంజూరు చేయాలని అధికారులకు సూచించారు.ల్యాండ్ కన్వర్షన్‌కు,ఇంటి నిర్మాణాలకు సంబంధించి మునిసిపాలిటీ,బావుడా,పంచాయతీ పరిధిలోని నిబంధనలను ప్రజలకు అర్థమయ్యే విధంగా తయారు చేయాలని ఆదేశించారు.లేఅవుట్ల క్రమబద్ధీకరణ ఆలస్యం అవుతుందని,తద్వారా ప్రభుత్వానికి వచ్చే రాబడి తగ్గుతుందని,బాపట్ల అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని,వాటిని వీలైనంత త్వరలో నిబంధనల మేరకు క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డి.గంగాధర్ గౌడ్,డిపిఓ ప్రభాకర్,బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా,బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి,బావుడా ప్లానింగ్ అధికారి షేక్ ఖలీషా తదితరులు పాల్గొన్నారు.




### ఫిర్యాదులు అత్యంత ప్రాధాన్యతతో

## చట్ట పరిధిలో విచారించి పరిష్కరించాలి









**బాపట్ల - నవభూమి :**దివ్యాంగులు,వృద్ధులు,మహిళల ఫిర్యాదులు అత్యంత ప్రాధాన్యతతో చట్ట పరిధిలో విచారించి పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఎస్పీ నిర్వహించారు. 71 మంది అర్జీదారులు వారి సమస్యలను జిల్లా ఎస్పీకి లిఖితపూర్వకంగా అర్జీలను అందజేశారు.జిల్లా ఎస్పీ అర్జీదారుల సమస్యలను కూలంకషంగా విని,వారు ఇచ్చిన అర్జీలను పరిశీలించి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి అర్జీలను చట్ట పరిధిలో విచారించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.కర్లపాలెం మండలం గణపవరంకు చెందిన మహిళ కప్పల వెంకటసుజాత అంగవైకల్యంతో బాధపడుతూ నడవలేని స్థితిలో ఉన్న దివ్యాంగుడ్కైన ఆమె కుమారుడు యశ్వంత్ కుమార్‌ను ఆటోలో తీసుకొని పోలీస్ ప్రధాన కార్యాలయానికి వచ్చింది.ఆ విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ సహృదయ భావనతో స్పందించి స్వయంగా కార్యాలయం బయటికి వచ్చి ఆటోలో ఉన్న యశ్వంత్‌ను చూసి వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు.చట్ట పరిధిలో వారి సమస్యను పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు.పిట్లవానిపాలెం మండలం చందోలు గ్రామానికి చెందిన మహమ్మద్ ఇలియాజ్ అను అతను,మరొక వృద్ధురాలు వృద్ధాప్యం వల్ల నడవడానికి ఇబ్బంది పడుతూ పోలీస్ ప్రధాన కార్యాలయానికి రాగావారి పరిస్థితిని గురించి పోలీస్ అధికారుల ద్వారా తెలుసుకున్న జిల్లా ఎస్పీ స్వయంగా వారి వద్దకే వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సమస్యను చట్ట పరిధిలో విచారించి పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు,వృద్ధులు,దివ్యాంగులు వారి సమస్యల పరిస్కారం కోసం పోలీస్ స్టేషన్లకు,కార్యాలయాలకు వచ్చినప్పుడు వారిపట్ల పోలీస్ అధికారులు సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు.వారి ఫిర్యాదులకు ముఖ్య ప్రాధాన్యతనిచ్చి,చట్ట పరిధిలో విచారించి బాధితులకు తగిన న్యాయం చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు.అర్జీలు పరిష్కారానికి తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను పోలీస్ ప్రధాన కార్యాలయానికి పంపాలన్నారు.అర్జీలను పరిష్కరించడంలో జాప్యత వహించినా,నిర్లక్ష్యంగా వ్యవహరించినా సంబంధిత అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, సిసిఎస్ డిఎస్పి జగదీష్ నాయక్,ఇతర పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## దార్శనికత గల నాయకుడు చంద్రబాబునాయుడు

**తిరుపతి-నవభూమి:** క్రమశిక్షణ గల విద్యార్థి.. దార్శనికత గల నాయకుడిగా ఎదిగారని చంద్రబాబునాయుడును ఆయన 75వ పుట్టినరోజు సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పలువురు వక్తలు పేర్కొన్నారు. ఎస్వీ యూనివర్సిటీ సెనేట్ హాల్లో పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఆదివారం భారీ కేక్ కట్ చేసి చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. సభాధ్యక్షత వహించిన శాప్ చైరన్ రవినాయుడు మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడి జీవితం యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. గ్రామీణ నేపథ్యం నుంచీ ఎదిగిన ఆయన ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదల, అంకిత భావంతోనే చంద్రబాబు నాయుడు ఈ స్థాయికి వచ్చారని చెప్పారు. చంద్రబాబు నాయుడికి స్కూల్, కాలేజ్, యూనివర్సిటీ దశల్లో స్నేహితులుగా, సన్నిహితంగా మెలిగిన అనేకమంది ఈ సభలో తమ జ్ఞాపకాలను, అనుభవాలను పంచున్నారు.



## అభిలాస్యకు గ్రాండ్ ప్రైజ్ లాప్టాప్ అందజేసిన ఎమ్మెల్యే వేగేశన




**బాపట్ల – నవభూమి :** గుంటూరు జాతీయస్థాయిలో ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఆర్గనైజేషన్ పరీక్షలో బాపట్ల శ్రీనివాస్ నగర్ కాలనీ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థిని ఆట్ల అభిలాస్యకు గ్రాండ్ ప్రైజ్ లాప్టాప్ సాధించగా బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ చేతులమీదుగా ఆ లాప్ టాప్ ను అందజేసి అభిలాస్యని అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఎన్.ఏ.జి.ఎం అంజయ్య, ఆర్.ఐ. అప్పాజీ, ప్రిన్సిపల్ అరుంధతి దేవి, కోఆర్డినేటర్ గోపీచంద్, డీన్ శివకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వేసవిలోనే మురుగు డ్రైన్స్ తవ్వకాలు ప్రారంభించాలి: కిసాన్ కాంగ్రెస్ డిమాండ్



**అమలాపురం. ఏప్రిల్,21.(. నవభూమి ప్రతినిధి) :**అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మురుగు పోయే డ్రైన్స్ ఈవేసవి లోనే తవ్వించాలని డిమాండ్ చేస్తు రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు కామన ప్రభాకర రావు ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిరచవహించారు. మే జూన్ నెలల్లో నే పూడిక తీయడం తవ్వడం వంటి పనులు చేపట్టాలని డిమాండ్ చేసారు. వర్షాలు పడితే పనులు జరగవని రైతులు నష్ట పోకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం లో వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ రవీంద్ర. చీకట్ల అబ్బాయి . అయితాబత్తుల సుభాషిణి . పెన్మెత్స జగ్గప్పరాజు. వడ్డీ నాగేశ్వరరావు. మాచవరపు శివన్నారాయణ డాక్టర్ దేవరపల్లి రాజేంద్రబాబు. వంటెద్దు బాబి . బిజె వి రెడ్డి బాబు . మహబూబ్ షకిలా దేసినీడి ఉదయభాస్కర రావు . గోడి భాస్కరరావు. ఏలేశ్వరం రాధాకృష్ణ. రాయుడు వెంకట రమణ .ఆప్పన శ్రీ రామకృష్ణ . మొల్లేటి వెంకటేశ్వరరావు. సంగీత సత్యనారాయణ. నీతి పూడి బాల సత్యనారాయణ నెల్లి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు .

## గదుల కోసం సీఆర్వో వద్ద భక్తుల రద్దీ



**తిరుమల-నవభూమి:**వరుసగా మూడు రోజుల సెలవులు. ఇంటర్ పరీక్షల ఫలితాలు వెల్లడి కావడం.. ఈ క్రమంలో తిరుమలలో నెలకొన్న రద్దీ ఆదివారమూ కొనసాగింది. సాయంత్రం 5 గంటల వరకున్న సమాచారం మేరకు సర్వదర్శన భక్తులకు శ్రీవారి దర్శనానికి 15 గంటల సమయం పడుతోంది. కాగా, ఆదివారం రాత్రి సర్వదర్శన క్యూలైన్లను అదనపు ఈవో వెంకయ్య చౌదరి పరిశీలించారు. టీబీసీ, ఏటీసీ వద్ద క్యూలైన్లలో భక్తులకు చేసిన ఏర్పాట్లను చూశారు. మొబైల్ ఫుడ్ వెహికల్స్‌ను పరిశీలించి భక్తులకు ఇబ్బంది లేకుండా అన్నప్రసాదాలను అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నూతనంగా ప్రారంభించిన మొబైల్ ఫుడ్ వెహికల్స్ ద్వారా భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు అందిస్తున్నామన్నారు. సర్వదర్శనం, ప్రత్యేక ప్రవేశ దర్శనం, స్లాటెడ్ సర్వదర్శన టోకెన్లు కలిగిన భక్తులకు ప్రణాళికబద్ధంగా సమన్వయంతో దర్శనాలు కల్పిస్తున్నామని తెలిపారు. శ్రీవారి దర్శన టోకెన్లు, టికెట్లు కలిగిన భక్తులు నిర్దేశిత సమయంలోనే క్యూలైన్‌లోకి ప్రవేశించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీఈవో రాజేంద్ర, వీజీవో సురేంద్ర, క్యాటరింగ్ ఆఫీసర్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## ఈ-వ్యర్థాల పునర్వినియోగాన్ని సామాజిక బాధ్యతగా తీసుకోవాలి: మంత్రి టీజీ భరత్

**కర్నూలు-నవభూమి:**ఈ-వ్యర్థాల పునర్వినియోగాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. స్థానిక అశోకనగర్‌లో ఆంధ్రప్రదేశ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఈ-వ్యర్థాల నిర్వహణపై వార్డు కార్యదర్శులు, శానిటరీ కార్యదర్శులు, కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత మాట్లాడుతూ చెత్తసేకరణ సమయంలోనే ఈ-వ్య ర్థాలను విభజించి సంబంధిత కార్మికులకు అందజేయాలని, దీనివల్ల వాటిని రీసైక్లింగ్ పునర్వినియోగం సులభతరమవుతుందని అన్నారు. ఈ సందర్భంగా నగరంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీ కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజ నీర్ పీవీ కిషోర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ బి.నవ్య, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, గ్రీన గ్లోబల్ రీసైక్లర్ ప్రతినిధులు పాల్గొన్నారు.




విశాఖపట్నం-నవభూమి:మహా విశాఖ నగరపాలక సంస్థ (జీవీఎంసీ) మేయర్ గొలగాని హరి వెంకటకుమారిపై అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో ఆమె మేయర్ పీఠం నుంచి వైదొలిగారు. దీంతో మేయర్ పీఠం కూటమి వశం కానున్నది.

## అతి విశ్వాసమే కొంపముంచింది..

సార్వత్రిక ఎన్నికల తర్వాత తమ పార్టీకి చెందిన కార్పొరేటర్లలో 27 మంది మంది, ఇండిపెండెంట్లలో నలుగురు కూటమిలో చేరడంతో కౌన్సిల్‌లో వైసీపీ బలం పూర్తిగా తగ్గిపోయింది. ఈ విషయం తెలిసి కూడా కూటమి నేతలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోతుందనే భ్రమలో తమ పార్టీ నేతలు పద్దరాని వైసీపీకి చెందిన పలువురు నాయకులు విమర్శలు గుప్పిస్తున్నారు. మేయర్‌తో స్వచ్ఛందంగా రాజీనామా చేయించకుండా మొండిగా వ్యవహరించి చివరకు పార్టీ పరువు తీశారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాపరిణామంతో వైసీపీ నేతల మధ్య ఉన్న అంతర్గత విభేదాలు బయటపడుతున్నాయి. నాలుగేళ్ల కిందట జరిగిన జీవీఎంసీ ఎన్నికల్లో వైసీపీ 58 వార్డులను గెలుచుకోవడంతో పాటు ఇండిపెండెంట్లుగా గెలిచిన నలుగురు కార్పొరేటర్ల మద్దతుతో మేయర్‌గా గొలగాని హరి వెంకటకుమారిని ఎంపిక చేసింది. అప్పటినుంచి జీవీఎంసీలో వైసీపీ నేతల హవాయే నడుస్తూ వచ్చింది. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో జీవీఎంసీలో పరిణామాలు శరవేగంగా మారసాగాయి. ఇండిపెండెంట్లుగా గెలిచిన నలుగురిలో ఇద్దరు టీడీపీలోచేరగా, మరో ఇద్దరు జనసేనలో చేరిపోయారు.



# రాష్ట్రాభివృద్ధే చంద్రబాబు ధ్యేయం



ఎమ్మిగనూరు-నవభూమి:రాష్ట్రాభివృద్ధే సీఎం చంద్రబాబు నాయుడు ధ్యేయమని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ కార్యాలయం నుంచి ఎమ్మెల్యే బీవీ, టీడీపీ నాయకులు సోమప్ప సర్కిల్ వరకు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. సోమప్ప సర్కిల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 75 కేజీల కేక్‌ను ఎమ్మెల్యే బీవీ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు విష యంలో వయసు అనేది నంబర్ మాత్రమేనన్నారు. యుగపురుషుడు ఎన్టీఆర్ అయితే చంద్రబాబు నాయుడు తెలుగు ప్రజలు వేడిని వాడిని, మేదస్సును ప్రపంచపటంలో పెట్టిన మహానుభావుడన్నారు. ఆయన వందేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. సీఎంకు ఎమ్మిగనూరు పార్టీ శ్రేణుల తరుపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, బ్రెడ్లు, పండ్లు అందజేశారు. నాయకులు కొండయ్య చౌదరి, మిఠాయి నరసింహులు, రామదాసు గౌడ్,మహేంద్ర బాబు, గుంటుపల్లి భాస్కర్ చౌదరి, కడిమెట్ల చెన్నారెడ్డి, యుకే వీరేంద్ర, అల్తాఫ్, కాశీం వలి, ధర్మపురం గోపాల్, చిన్నరాముడు, మహేష్, నారాయణరెడ్డి, మాచాని శివశంకర్, తురేగల్ నజీర్, నంబూరి సురేష్‌చౌదరి, నవాజ్, ఫారుక్, సురేష్, మాచాని శివకుమార్, రంగస్వామి గౌడ్, రామకృష్ణనాయుడు, సూర్యనా రాయణ రెడ్డి, అంజి, కటారి రాజేంద్ర పాల్గొన్నారు.కమ్మసంఘం ఆధ్వర్యంలో... పట్టణంలోని అమరావతి రెసిడెన్సిలో ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలను కమ్మసంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. టీడీపీ నాయకులు బాస్కర్ల చంద్ర శేఖర్ చౌదరి, కమ్మసంఘం గౌరవాధ్యక్షులు మహేంద్రబాబు, అధ్యక్షులు గుంటుపల్లి భాస్కర్ చౌదరి, ఉపా?ధ్యక్షుడు నరసింహారావు, తమ్మినేని రవిశంకర్, ట్రెజరర్ కాకర్ల వీరేష్ చౌదరి, సభ్యులు నంభూరి సూరేష్ చౌదరి, జగదీష్, సురేష్, ఉపేంద్ర, గురుప్రసాద్, లోకేష్, రాఘవేంద్ర, వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, హనుమంతు పాల్గొన్నారు.మంత్రాలయం: రాష్ట్రాభివృద్ధి సీఎం చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని మంత్రాలయం టీడీపీ నియోజకవర్గ ఇనచార్జి ఎన రాఘవేం ద్రరెడ్డి అన్నారు. ఆదివారం మాధవరంలోని తననివాసంలో చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రంలో టీడీపీ సీనియర్ నాయకులు రఘునాథరెడ్డి, రాకేష్‌రెడ్డి, తెలుగు రైతు జిల్లాప్రతినిధి, దూదేకుల సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారులు సాయిబాబు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి చావిడి వెంకటేష్, మాజీ జడ్పీటీసీ ఆర్ లక్ష్మయ్య, చంద్ర, ఎస్‌ఎం గోపాల్ రెడ్డి, పవనకుమార్, గోపాల్, వరదరాజు, నాగేష్ నాయుడు, లింగప్ప, రాజన్న, ఏసన్న, రామకృష్ణ, ఉరుకుందు, బొజ్జప్ప, చాకలి రాఘవేంద్ర, విజయ్‌కుమార్, నరసింహులు పాల్గొన్నారు.గోనెగండ్ల: మండల కేంద్రమైన గోనెగండ్లలో ఆదివారం సీఎం చంద్రబాబు నాయుడి 75వ జన్మదిన వేడుకలను మండల టీ డీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. టీడీపీ కార్యాలయ ఆవరణంలో కార్యకర్తలు కేక్ కట్‌చేసి శుబాకాక్షలు తెలుపుకున్నారు. మిఠాయిలు పం చుకున్నారు. నాయకులు బేతాళబడేసా, తిరుపత్యనాయుడు, తిమ్మారెడ్డి, రంగముని, అడ్వకేట్ చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, కాంట్రాక్టర్ షేక్షావలి, రాజేష్, హరికృష్ణ, రమణ, భారతం రహంతుల్లా, మిన్నల్ల, ఫకృద్దీన, రఫీక్, ఐరన బండ బాషా, నూర, మదీనా పాల్గొన్నారు.పెద్దకడుబూరు: మండల కేంద్రమైన పెద్దకడుబూరుతో పాటు ఆయా గ్రామాల్లో టీడీపీ నాయకులు ఆదివారంముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం 8గంటలకే మండల కేంద్రమైన పెద్దకడుబూరులో టీడీపీ రాష్ట్ర రైతు సంఘం అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, తెలుగు మహిళా నాయకురాలు నరవ శశిరేఖ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి, మిఠా యిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. మల్లికార్జున, మీసేవా ఆంజనేయులు, వీరేష్‌గౌడు, ఎంజీ నరసన్న, లక్ష్మన్న, నరసింహారెడ్డి, ఈరన్న పాల్గొన్నారు.కౌతాళం: మండల కేంద్రమైన కౌతాళంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను రెండు వర్గాలుగా విడిపోయి పోటాపోటీగా నిర్వహించారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నబసప్ప ఆధ్వర్యంలో పార్టీ మండల నాయకులతో కలసి ఘనంగా జరుపుకున్నారు. పార్టీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు ఉలిగయ్య ఆధ్వర్యంలో జన్మదిన నిర్వహించారు. నాయకులు బాపురం శివమోహన రెడ్డి, కోట్రేష్‌గౌడ్,, కురుగోడు, దొడ్డనగౌడ్, కుంబళనూరు సర్పంచ వీరేష్, ఈరన్న గౌడ్,కౌతాళం టౌన టీడీపీ అధ్యక్షుడు కాశీవిశ్వనాథ్, మంజు నాథ, మైనార్టీ నాయకులు రహిమాన, రఫీక్, ఉరుకుంద నరసింహులు, శివప్పగౌడ్ ఉన్నారు.కోసిగి: మండల కేంద్రమైన కోసిగిలో టీడీపీ నాయకులు వేర్వేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంత్రాలయం టీడీపీ ఇనచార్జి రాఘవేంద్రరెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి రెండు వర్గాల నాయకులు, కార్యకర్తలు వేడుకలు జరుపుకున్నారు. రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్తురెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి ప్రత్యేక పూజలు చేసి ఆలయం ముందు కేక్ కట్ చేశారు. తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్‌రెడ్డి, పెండ్యాల భరద్వాజశెట్టి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్‌చేసీ సీఎం చంద్రబాబు పుట్టినరోజు ఘనంగా నిర్వహించారు. పేదలకు అన్నదానం నిర్వహించారు. టీడీపీ నాయ కులు జ్ఞానేష్, నాడిగేని అయ్యన్న, కోసిగి, ఆలూరు మాజీ జడ్పీటీసీలు రామకృష్ణ, రాంభీమ్ నాయుడు, నాడిగేని చిన్నతాయన్న, గౌస్, మదిరి వీరారెడ్డి, వీరయ్య, ఉప్పలపాటి అర్జున, గుండేష్, రంగారెడ్డి, సొట్టయ్య, నాడిగేని మహాదేవ, ఈరెడ్డి, ఉలిగయ్య, సోల్మాన రాజు, గాంధీనగర్ శ్రీను, కృష్ణారెడ్డి, రామయ్య, హనుమంతు, మారేష్ ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఈస్టర్

మంత్రాలయం-నవభూమి:మంత్రాలయం, మాధవరం, రచ్చుమర్రి, మాలపల్లి, రాంపురం, చెట్నహళ్ళి, సూగూరు, వగరూరు, తిమ్మాపురం, తుంగభద్ర గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో ఈస్టర్ జరుపుకున్నారు. సీఎస్ఐ డివిజనల్ చైర్మన రెవ. వేదనాయకం, జానవెస్లీ, ఎస్‌డీ రాజన్న, యేసయ్య, రెవ.సేతు ఆధ్వర్యంలో చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తెల్లవారుజామున ఆధ్యాత్మిక క్రైస్తవ భక్తి పాటలతో గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుతో యేసుక్రీస్తు సమాధి నుంచి లేశారని సువార్త ప్రకటించారు. దావీదు తనయా యేసన్న.... యూదుల రాజా హోసన్నా.... అంటూ జయధ్వనులు పలుకుతూ సంబ రాలు చేసుకున్నారు. అనంతరం చర్చిల్లో ఈస్టర్ ప్రత్యేకతను పాస్టర్లు వాక్య సందేశాన్ని చేశారు. కార్యక్రమంలో సంఘ నిర్వాహకులు భూపతి, తిమోతి, వినోద్, జగదీష్, పాలరాజు, మేకల తిమోతి, యోబు, ప్రభుదాసు, కుమార్, దేవదాసు, మరియప్ప, నరసింహులు, దానియేలు, రాజు పాల్గొన్నారు.కోసిగి: మండల కేంద్రమైన కోసిగితో పాటు చింతకుంట, పల్లెపాడు, డి.బెళగల్, ఐరన్‌గల్, సాతనూరు, కందుకూరు, కామనదొడ్డి, జుమాల దిన్నె, వందగల్లు గ్రామాల్లో ఆదివారం క్రైస్తవులు ఈస్టర్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం నుంచే చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సీఎస్ఐ, రోమన కాథలిక్, క్రీస్తు సంఘం, ఏసుకృప ప్రార్థన మందిరం వంటి చర్చిలలో పాస్టర్లు రాజారత్నం, ప్రేమ్ కుమార్, దేవపుత్ర, ఫాదర్ జాకోబు, చిదానంద, ఫోని, శ్రీను, శాంతమూర్తి ఆయా చర్చిలలో యేసు సందేశమిచ్చారు.

## ప్రధాని మోదీ ఏపీ పర్యటన ఏర్పాట్లపై మంత్రి మండలి భేటీ



అమరావతి-నవభూమి : ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏపీ రాజధాని అమరావతిలో మే2వ తేదీన పర్యటించనున్నారు. అమరావతిలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. మోదీ ఏపీ పర్యటన ఏర్పాట్లపై మంత్రివర్గ ఉప సంఘ సమావేశం సోమవారం జరుగనుంది. మరికాసేపట్లో మంత్రులు సమావేశం కానున్నారు. ప్రధాని పర్యటనకు సంబంధించి జరుగుతున్న ఏర్పాట్ల వివరాలతో రావాల్సిందిగా అధికారులకు మంత్రులు ఆదేశించారు. విజయవాడ ఇరిగేషన్ క్యాంప్ కార్యాలయంలో ఈ సమావేశం నిర్వహించనున్నారు. మంత్రులు పొంగూరు నారాయణ, నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్, సత్య కుమార్ యాదవ్ ఆయా శాఖల ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరుకానున్నారు.కేంద్రమంత్రులను కలవనున్న సీఎం చంద్రబాబు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు రేపు(మంగళవారం) ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులను కలువనున్నారు. వ్యక్తిగత పర్యటన నిమిత్తం కుటుంబ సభ్యులతో కలిసి చంద్రబాబు విదేశాలకు వెళ్లిన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం అర్ధరాత్రి 12 గంటలకు ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకుంటారు.అక్కడి నుంచి ఢిల్లీలో ముఖ్యమంత్రి అధికారిక నివాసం అయిన వన్ జన్ పథ్‌కు వెళ్లి బస చేస్తారు. 22వ తేదీ మంగళవారం ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులను చంద్రబాబు కలుస్తారు. ఏపీకి సంబంధించిన పలు అంశాలు, ప్రాజెక్టులపై వారితో చర్చిస్తారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో పాటు, జలవనరుల శాఖామంత్రి, న్యాయ శాఖా మంత్రితో సీఎం చంద్రబాబు భేటీ అయ్యే అవకాశం ఉంది.

## సేంద్రీయ సాగులో ముందడుగు

సబ్బవరం-నవభూమి:: మండలంలోని అమృతపురం గ్రామం ఉద్యాన పంటలకు పెట్టింది పేరు. ఈ పంటల సాగులో రైతులు ఎప్పటికప్పుడు ఆధునిక పద్ధతులు అవలంబిస్తుంటారు. విశాఖ నగరానికి చేరువగా ఉండడంతో కూరగాయలకు గిరాకీ వుంది. దీంతో ఎక్కువ మంది రైతులు ఏడాది పొడవునా వివిధ రకాల కూరగాయ పంటలను పండిస్తున్నారు. ఉద్యాన పంటలను సాగు చేసే రైతుల్లో గండి ముత్యాలనాయుడు మిగిలిన రైతులకన్నా ఒక అడుగు ముందుకు వుంటారు. గత పదేళ్లుగా ఇక్కడ పూర్తిగా సేంద్రీయ విధానంలోనే పంటలు సాగు చేస్తున్నారు. ఎప్పటికప్పుడు ఆధునిక విధానాలు పాటిస్తూ తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధిస్తున్నారు. వ్యవసాయం దండగ కాదు.. పండుగ అని నిరూపిస్తున్న ఆయనతో 'ఆంధ్రజ్యోతి' మాటామంతీ...రసాయన ఎరువులు, పురుగు మందులు వినియోగించి పంటలను సాగు చేయడం వల్ల పెట్టుబడులు పెరగడమే కాకుండా భూమి భౌతిక పరిస్థితి దెబ్బతింటుంది. పంటలకు మేలు చేసే పలు రకాల పురుగులు, కీటకాలు నశిస్తాయి. మరోవైపు ఎరువులు, పురుగు మందులు వినియోగించి పండించిన పంటలపై.. ముఖ్యంగా కూరగాయలు, ఆకు కూరలపై వీటి అవశేషాలు వుంటాయి. వీటిని ఆహారంగా తీసుకుంటే పలురకాల దీర్ఘకాలిక వ్యాధులబారిన పడే ప్రమాదం వుందని శాస్త్రవేత్తలు పరిశోధనల ద్వారా నిర్ధారించారు. దీంతో పంటల సాగులో రసాయన ఎరువులు, క్రిమి సంహారక మందులు వినియోగించకూడదని సుమారు పదేళ్ల క్రితం నిర్ణయించుకున్నాను. ఇదే సమయంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ప్రకృతి సాగును ప్రోత్సహించింది. దీంతో సేంద్రీయ వ్యవసాయంపై పూర్తిస్థాయిలో దృష్టి సారించాను. ద్రవ జీవామృతం, ఘన జీవామృతం, కషాయాలు తయారు చేసి వినియోగిస్తున్నాను. వీటి కోసం దేశవాళీ గోవులను కొనుగోలు చేసి పోషిస్తున్నాను.

## వేసవిలో నీటి ఎద్దడి నివారణ


విశాఖపట్నం-నవభూమి:వేసవిలో నీటి ఎద్దడి నివారణకు ప్రణాళికలు రూపొందించామని, పనులు అమలుచేశామని జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి (సీఈవో) పి.నారాయణమూర్తి పేర్కొన్నారు. ఆయన 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధితో మాట్లాడుతూ, రక్షిత మంచినీటి పథకాల నిర్వహణ, సిబ్బంది జీతాలు, బోర్లు మరమ్మతులకు 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ.ఆరు కోట్లు కేటాయించామన్నారు. సమ్మర్ క్రాష్ ప్రోగ్రామ్‌లో భాగంగా చేతిపంపుల (బోర్లు) మరమ్మతుకు 15వ ఆర్థిక సంఘం నిధులతో మండల పరిషత్‌లు విడిభాగాలు కొనుగోలు చేశాయని, చేతిపంపులు, నీటి పథకాల మరమ్మతులు పూర్తిచేశామని చెప్పారు. ఇంకా ప్రతి మండలంలో అత్యవసర పనుల కోసం విడిభాగాలు సిద్ధంగా ఉంచామన్నారు. నీటి పథకాలు, బోర్ల మరమ్మతులకు సంబంధించి ఆయా మండలాల్లో గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించామన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా అనేక గ్రామాలకు తాగునీరు అందుతున్నదని, ఇప్పటికే ఉన్న రక్షిత నీటి పథకాల నుంచి ఇంటింటికీ కొళాయిల ద్వారా నీరు సరఫరా చేస్తున్నాని చెప్పారు.

## శ్రీవారిని ఎంతమంది భక్తులు దర్శించుకున్నారో తెలుసా?



తిరుమల,నవభూమి: కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీనివాసుడిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. పరీక్షలు అయిపోవడంతో పాటు వేసవి సెలవులు వచ్చేయడంతో చాలా మంది తిరుమల బాట పట్టారు. దీంతో తిరుమలలో భక్తుల రద్దీ ఒక్కసారిగా పెరిగిపోయింది. ఆ గోవిందుడిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. భక్తులు అధికంగా తరలిరావడంతో శ్రీవారి దర్శనానికి గంటల సమయం పడుతోంది. శ్రీవారిని దర్శించుకునేందుకు దాదాపు ఏడు కంపార్ట్‌మెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. శ్రీవారి సర్వదర్శనం కోసం దాదాపు 12 గంటల సమయం పడుతోంది.అలాగే వేసవి సెలవుల్లో శ్రీవారిని దర్శించుకునే భక్తుల సంఖ్య మరింత ఎక్కువ అయ్యే అవకాశం ఉండనుంది. ఇక నిన్న (ఆదివారం) వారాంతం కావడంతో తిరుమల శ్రీవారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. దాదాపు 25,078 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. అలాగే శ్రీవారికి తలనీలాలు సమర్పించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. నిన్న శ్రీవారికి హుండీ ద్వారా రూ.3.85కోట్ల ఆదాయం వచ్చింది.ఉదయం సేవలు:ఈరోజు (సోమవారం) తెల్లవారుజాము నుంచే తిరుమలేశుడికి పలు సేవలు నిర్వహించారు అర్చకులు. సుప్రభాత సేవ, తోమాల సేవ, ఏకాంత సేవ, తొలి అర్చన, సహస్ర నామ నిర్వహించారు. ఉదయం 8 గంటలకు శ్రీవారికి విశేష పూజ చేశారు. ఉదయం ఏడు గంటల నుంచి శ్రీవారిని దర్శించుకునేందుకు అనుమతి ఇచ్చారు. రాత్రి ఏడు గంటల వరకు గోవిందుడిని దర్శించుకోవచ్చు. ఇక మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కళ్యాణోత్సవం, బ్రహ్మోత్సవం, వసంతోత్సవం, ఉంజల్ సేవలు నిర్వహించనున్నారు.సాయంత్రం సేవలు ఇవే...సాయంత్రం 5:30 నుంచి 6:30 గంటలకు: సహస్ర దీపాలంకరణ సేవ,సాయంత్రం 7:00 నుంచి రాత్రి 8:00 గంటల వరకు: కైంకర్యం సేవ,రాత్రి 8 గంటల నుంచి అర్ధరాత్రి 1 గంట వరకు: శుద్ధి ఏకాంత సేవ,,అర్ధరాత్రి 1:30 గంటలకు: ఏకాంత సేవ నిర్వహిస్తారు అర్చకులుతిరుమల ఘాట్ రోడ్డులో ట్రాఫిక్ నియంత్రణకుమరోవైపు తిరుమల కొండకు భక్తులు భారీగా తరలిరావడంతో తిరుమల ఘాట్ రోడ్డు వద్ద ట్రాఫిక్ సమస్య ఇబ్బంది పెడుతోంది. అలిపిరిలోని సప్తగిరి తనిఖీ కేంద్రం నుంచి దాదాపు 10 వేల వాహనాలు తిరుమల కొండకు వెళ్తున్నట్లు టీటీడీ గుర్తించింది. ఈ క్రమంలో తిరుమల ఘాట్ రోడ్డు వద్ద ట్రాఫిక్ సమస్య ఇబ్బందులకు గురిచేస్తోంది. అధిక సంఖ్యలో వాహనాలు రావడంతో పర్యావరణ సమస్య కూడా తలెత్తుతోంది. గోవింద నామాలు వినపడాల్సిన చోట వాహనాల శబ్దం, హారన్ సౌండ్స్ వినబడుతున్న పరిస్థితి. దీంతో తిరుమల ఘాట్ రోడ్డులో ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు టీటీడీ ప్రయత్నిస్తోంది. విజన్ 2047లో భాగంగా టీటీడీ అలిపిరి వద్ద బేస్ క్యాంప్ నిర్మాణం చేపట్టాలని టీటీడీ నిర్ణయించింది. అలిపిరి వద్ద దాదాపు 15 హెక్టార్లలో బేస్ క్యాంప్ నిర్మాణం చేపట్టనుంది టీటీడీ. దాదాపు 25 వేల మంది భక్తులకు సరిపడా సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావాలని ఆలోచనలో ఉంది టీటీడీ. అందులో భాగంగా తిరుమల కొండకు చేరే భక్తులను అలిపిరి నుంచే నియంత్రించాలని ప్లాన్ చేసిన టీటీడీ బేస్ క్యాంప్ నిర్మాణాన్ని చేపట్టాలని నిర్ణయించింది.అలిపిరి వద్ద పరిస్థితి ఇదీ ఇదిలా ఉండగా.. అలిపిరి టోల్‌గేట్ వద్ద భారీగా వాహనాలు బారులు తీరాయి. ఇదంతా కూడా తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖల ప్రభావం అని అక్కడి సిబ్బంది చెబుతున్నారు. వీఐపీ దర్శనాలు, శ్రీవాణి దర్శనాలు అన్ని ఉదయం వేళలో ఉండడంతో అలిపిరి వద్ద రద్దీ అధికంగా ఉంది. ఈ రెండింటిలో ఏదో ఒక దాని సమయం మార్చాలని భక్తులు కోరుతున్నారు. అలిపిరి నుంచి చెక్ పాయింట్ దాటడానికి దాదాపు మూడు గంటల సమయం పడుతోంది. దీంతో చిన్న బిడ్డలు, వృద్ధులు ఉన్న భక్తులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్న పరిస్థితి.

## 'ఏపీవో' కుర్చీలు ఖాళీ!



కుప్పం,-నవభూమి:: ఉపాధి హామీ పథకం ఏపీడీ పోస్టులో వెంకటరత్నం కొనసాగుతున్నారు. అయితే ఆయన కుప్పంలోని జాతీయ వనరుల అభివృద్ధి కేంద్రంలో గల ఉపాధి కార్యాలయంలో ఉండడం చాలా అరుదు. అదేమంటే క్యాంపుల్లో ఉన్నానని చెబుతారు. పోనీ, మండలాల స్థాయిలో ఏపీవో పోస్టులు అయినా రెగ్యులర్ ఉద్యోగులతో భర్తీ అయ్యాయా అంటే అదీ లేదు. కుప్పం ఏపీవో పోస్టులో ప్రస్తుతం శాంతిపురం నుంచి వచ్చిన కంప్యూటర్ ఆపరేటర్ కమ్ క్లర్క్ హరి ఇన్‌చార్జిగా కొనసాగుతున్నారు. 2024లో జూన్‌లో ఎన్నికల తర్వాత ఏర్పడిన కొత్త ప్రభుత్వంలో అంతకుముందున్న అధికారులు బదిలీ అయ్యారు. అప్పటి నుంచి కుప్పం ఏపీవోగా ఇంజనీరింగ్ కన్సల్టెంట్ జ్యోతి కొనసాగారు. సుమారు పది రోజుల క్రితం జరిగిన బదిలీల్లో ఆమె వెళ్లిపోగా, మళ్లీ శాంతిపురం మండలం నుంచి కంప్యూటర్ ఆపరేటర్ హరి ఇన్‌చార్జిగా వచ్చారు. శాంతిపురంలో కూడా ఆరేడు నెలలుగా ఈయనే ఇన్‌చార్జి ఏపీవోగా ఉన్నారు. మొన్న జరిగిన సాధారణ బదిలీల్లో మాత్రమే వి.కోట నుంచి రెగ్యులర్ ఏపీవో గౌరీశంకర్ వచ్చి బాధ్యతలు తీసుకున్నారు. రామకుప్పం మండలంలో వైసీపీ హయాంలో ఉన్న ఏపీవో రవికుమార్.. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన ఆరేడు నెలలదాకా కొనసాగారు. ఆపైన కొన్ని అవకతవకలు బయటపడడంతో ఆయన్ను ప్రభుత్వానికి సరెండర్ చేశారు. మధ్యలో కింది స్థాయి అధికారి ఇన్‌చార్జి ఏపీవోగా బాధ్యతలు నిర్వహించారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో బంగారుపాళ్యం మండలం నుంచి ఇంజనీరింగ్ కన్సల్టెంట్ రామకుప్పానికి వచ్చారు. ఆయనే ఇన్‌చార్జి ఏపీవోగా కొనసాగుతున్నారు. గుడుపల్లె మండలంలో ఉపాధి హామీ పరిస్థితి మరీ ఘోరంగా తయారైంది. ఇక్కడ ఏపీవో, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ పోస్టులు రెండూ ఖాళీగానే ఉన్నాయి. కనీసం ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఉండిఉంటే ఆ వ్యక్తికి ఏపీవో ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించేవారు. అర్హత కలిగిన ఉద్యోగులు లేకపోతే ఎంపీడీవో మాత్రమే ఇన్‌చార్జి ఏపీవోగా వ్యవహరించాలి. అయితే గుడుపల్లెలో ఎంపీడీవో పోస్టు కూడా ఖాళీగా ఉంది. రామకుప్పం ఈవోపీఆర్డీ రాధాకృష్ణ ఇన్‌చార్జిగా ఉన్నారు. ఆయనే ప్రస్తుతం ఉపాధి వ్యవహారాలు కూడా చూసుకుంటున్నారు. త్వరలోనే ఇక్కడి టెక్నికల్ అసిస్టెంట్ సంతోశ్‌కు ఇన్‌చార్జి ఏపీవోగా బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. మొత్తంమీద ఒక్క శాంతిపురంలో తప్ప, మిగిలిన మూడు మండలాల్లో ఏపీవో కుర్చీలు ఖాళీగా ఉండి, ఇన్‌చార్జిలతో నడుస్తున్నాయి.పని ఒత్తిడితో సతమతం ఉపాధి హామీ పథకాన్ని ప్రతి ప్రభుత్వ శాఖలో జరుగుతున్న అభివృద్ధి పనులకూ అనుసంధానం చేసింది ప్రభుత్వం. దీనిప్రకారం పంచాయతీరాజ్ శాఖలో సిమెంటు రోడ్లు, అంగన్వాడీ భవనాలు, ప్రహరీ నిర్మాణాలు సాగుతున్నాయి. ఇరిగేషన్ శాఖలో చెక్ డ్యామ్‌లు, ఆర్‌డబ్ల్యూఎసలో సీసీ డ్రైనేజీ పనులు కొనసాగుతున్నాయి. ఇవిగాక రెగ్యులర్‌గా నడిచే ట్రెంచ్‌లు, ఫారం పాండ్ వంటి పనులు సరేసరి. ఒక్కో మండలంలో అన్నీ కలిపి సుమారుగా 220 నుంచి 300 దాకా పనులు జరుగుతున్నాయి. దాదాపు రూ.6 కోట్లనుంచి రూ.8కోట్ల దాకా వీటి విలువ ఉంటుంది. ఉదాహరణకు కుప్పం మండలంలో సుమారు రూ.7కోట్ల విలువ కలిగిన 275 పనులు నడుస్తున్నాయి. శాంతిపురం మండలంలో సైతం సుమారు ఆరేడు కోట్ల రూపాయలు విలువ కలిగిన దాదాపు 250 పనులు జరుగుతున్నాయి. ఇతర డిపార్టుమెంట్లతో అనుసంధానమైన పనులకు మెటీరియల్ కాంపొనెంట్ సంబంధం లేకపోయినా, కూలీ వేతనాలకు సంబంధించిన లెక్కలు ఉపాధి సిబ్బందే చూడాల్సి ఉంటుంది. దీంతో పని ఒత్తిడి పెరిగిపోతున్నదని ఉపాధి హామీ పథకం సిబ్బంది వాపోతున్నారు. కనీసం ఖాళీగా ఉన్న ఏపీవో పోస్టులతోపాటు ఇతర పోస్టులను కూడా రెగ్యులర్ సిబ్బందితో భర్తీ చేయాలని చేయాలని కోరుతున్నారు.

## తాచేరుపై వంతెన నిర్మాణం ఎప్పుడో?

బుచ్చెయ్యపేట-నవభూమి:: మండలంలోని విజయరామరాజుపేట వద్ద తాచేరు నదిపై వంతెన కూలిపోయి పదహారు నెలలైనప్పటికీ కొత్త వంతెన నిర్మాణానికి అతీగతీ లేదు. తాత్కాలికంగా నిర్మించిన డైవర్షన్ రోడ్డు వర్షా కాలంలో వరద నీటితో మునిగిపోయి వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. విశాఖ, అనకాపల్లి, చోడవరం వైపు నుంచి మాడుగుల, పాడేరు వైపునకు వెళ్లడానికి ఇదే ప్రధాన రహదారి కావడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. బుచ్చెయ్యపేట మండలంలో వడ్డాది నుంచి చోడవరం వైపు వెళ్లే ఆర్‌అండ్‌బీ రోడ్డులో విజయరామరాజుపేట వద్ద తాచేరు నదిపై బ్రిటీష్ హయాంలో వంతెన నిర్మించారు. వంతెన సామర్థ్యం 30 టన్నులు. కానీ 60-70 టన్నుల బరువైను గ్రానైట్ రాళ్లను రవాణా చేసే వాహనాలు ఈ వంతెన మీదుగా రాకపోకలు సాగించడంతో బలహీనంగా మారి శిథిలావస్థకు చేరింది. ఈ విషయం ఆర్‌అండ్‌బీ అధికారుల దృష్టికి వచ్చినప్పటికీ అధిక లోడుతో వెళ్లే వాహనాలను నియంత్రించలేకపోయారు. అంతా అనుకున్నట్టే 2023 డిసెంబరు 20న వంతెన కూలిపోయింది. దీంతో వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాలోకి మళ్లించాల్సి వచ్చింది. సుమారు నెల రోజుల తరువాత నదికి అడ్డగా సిమెంట్ తూములు వేసి, వాటిపై గ్రావెల్ పోసి కాజ్‌వే నిర్మించారు. ఇది లోతట్టుగా ఉండడంతో నదిలో నీటి ప్రవాహం పెరిగితే రోడ్డు పైనుంచి నీరు పారుతున్నది. గత ఏడాది వర్షాకాలంలో వరద ధాటికి గ్రావెల్‌తోపాటు తూములు కూడా కొట్టుకుపోయాయి. దీంతో సమస్య మళ్లీ మొదటికొచ్చింది. అధికారులు కొత్తగా తూములువేసి, గ్రావెల్‌తో డైవర్షన్ రోడ్డును పునరుద్ధరించారు. ఈ నేపథ్యంలో గత ఏడాది జూన్ 17న ఎంపీ సీఎం రమేశ్, చోడవరం ఎమ్మెల్యే కేఎస్‌ఎన్‌ఎస్.రాజు, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు ఇక్కడకు వచ్చి పరిశీలించారు. కొత్త వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని ఆర్‌అండ్‌బీ అధికారులను ఆదేశించారు. కాగా వడ్డాది నుంచి చోడవరం మండలం వెంకన్నపాలెం జంక్షన్ వరకు కొత్త కల్వర్టులు నిర్మించాల్సి వుందని, వీటితోపాటు తాచేరు నదిపై కొత్తవంతెన నిర్మాణానికి రూ.5 కోట్లతో ప్రతిపాదలు తయారు చేసి పంపామని ఆర్‌అండ్‌బీ చోడవరం ఏఈ సత్యప్రసాద్ తెలిపారు. అనుమతులు వచ్చిన వెంటనే టెండర్ల ప్రక్రియ పూర్తిచేసి వంతెన నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ఆయన చెప్పారు.

## నూకాంబిక ఆలయం కిటకిట

అనకాపల్లి-నవభూమి::అనకాపల్లి నూకాంబిక అమ్మవారి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. కొత్త అమావాస్య జాతర ప్రారంభమైన తరువాత అమ్మవారి దర్శనానికి అత్యధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయ పరిసరాలు రద్దీగా మారాయి. అంతకుముందు ఉదయం ఆరు గంటలకు ఆలయ అర్చకులు బాలాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాధారణ భక్తులకు దర్శనాలు ప్రారంభించారు. అప్పటికే భక్తులు క్యూలైన్లలో పెద్ద సంఖ్యలో వేచివున్నారు. ఆలయం లోపల, ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన క్యూలైన్లు నిండిపోయి రోడ్డుపైనా బారులు తీరారు. రాత్రి ఎనిమిది గంటలకు ఆలయం మూసివేసే వరకు భక్తులరాక కొనసాగింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 75వ జన్మదినం సందర్భంగా గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ పీలా నాగశ్రీను, ఉత్సవ ప్రత్యేకాధికారి శోభారాణి, ఈవో రాంబాబు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

